

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 48 | ది.18-4-2025 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## జర్నలిస్టుల క్రికెట్ పోటీల కప్ ను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు



**అమరావతి, ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** అమరావతి మీడియా ప్రతినిధులు నిర్వహించే క్రికెట్ టోర్నీ కప్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈనెల 18, 19, 20 తేదీల్లో అమరావతి జర్నలిస్టు క్రికెట్ లీగ్ పేరుతో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడులోని ఏసీఏ క్రికెట్ స్టేడియంలో ఈ పోటీలు జరుగనున్నాయి. మీడియాలో వివిధ విభాగాలకు చెందిన మొత్తం 10 జట్లు టోర్నీలో పాల్గొంటున్నాయి. మూడు రోజులు పాటు జరిగే పోటీలకు అన్ని ఏర్పాట్లు ఇప్పటికే నిర్వాహకులు పూర్తి చేశారు.

# జపాన్ పర్యటనలో సీఎంరేవంత్ రెడ్డి కీలక ఒప్పందాలు





**హైదరాబాద్,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్ట్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టుబడును ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీకి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టుబడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ మొబిలిటీ రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

# వైఎస్ జగన్‌కు ఈడీ భారీ షాక్



**హైదరాబాద్,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసులో చాలా కాలం తర్వాత ఇడి కీలక ఆదేశాలు జారీ చేసింది. దాల్మియా సిమెంట్స్ కు చెందిన మొత్తంగా రూ. 793 కోట్ల ఆస్తులను జప్తు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కడప జిల్లాలోని సున్నపురాయి గనుల తవ్వకాల్లో అక్రమాలు జరిగాయని గతంలో సిబిఐ చార్జిషీటు దాఖలు చేసింది. దీనిపై 2013 లో సిబిఐ దాఖలు చేసిన చార్జ్ షీట్ ఆధారంగా ఇడి కేసులు పెట్టింది. ఈ వ్యవహారంలో మొత్తం రూ. 150 కోట్ల మేర జగన్ లబ్ధి పొందారని సిబిఐ తేల్చింది. సిబిఐ చార్జ్ షీట్ ఆధారంగా మనీ లాండరింగ్ జరిగిందని ఇడి తేల్చి ఇప్పుడు ఆస్తులు జప్తు చేస్తూ నిర్ణయం తీసుకుంది. సిబిఐ చార్జ్‌షీట్ ఆధారంగా మనీ లాండరింగ్ జరిగిందని ఇడి తేల్చి ఇప్పుడు ఆస్తులు జప్తు చేస్తూ నిర్ణయం తీసుకుంది. జగన్ రూ.150 కోట్ల లబ్ధిని షేర్లు, హవాలా రూపంలో నగదు పొందినట్లు ఇడి గుర్తించింది. రూ.95కోట్లు రఘురాం సిమెంట్స్‌లో షేర్లు పొందారు. ఇది తర్వాత భారతి సిమెంట్స్ గా మారింది. రూ.55కోట్లు హవాలా రూపంలో డబ్బు ఇచ్చినట్లు గుర్తించారు. కడప జిల్లాలోని సుమారు 417 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న సున్నపురాయి గనులను దాల్మియా సిమెంట్స్ సంస్థకు అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వ కాలంలో లీజుగా మంజూరు చేశారు. జగన్‌మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసుల్లో దాల్మియా సిమెంట్స్ కేసు కీలకమైనది. కడప జిల్లాలో దాల్మియా సిమెంట్స్‌కు 417 హెక్టార్ల భూమి కేటాయించారు. ఇందులో సున్నపు రాయి ఉంటుంది. ఈ భూములు కేటాయించినందుకు జగన్‌కు సంబం ధించిన సాక్షి మీడియా గ్రూప్ , ఇతర సంస్థలలో భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టినట్లు సిబిఐ కేసు పెట్టింది. దాల్మియా సిమెం ట్స్ నుండి వచ్చిన పెట్టుబడులు అక్రమ ఆదాయంగా ఇడి నిర్ణయించింది. గతంలో దాల్మియా సిమెంట్స్‌కు చెందిన పునీత్ దాల్మియా తమపై ఉన్న కేసును కొట్టివేయాలని తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎప్పుడూ విచారణకు హాజరు కాలేదు. 2021లో ఈ పిటిషన్ విచారణ సందర్భంగా వాయిదా కోరినందుకు హైకోర్టు రోజుకు రూ. 50,000 ఖర్చులు చెల్లించాలని పునీత్ దాల్మియాను ఆదేశించింది. ఉద్దేశ పూర్వకంగా విచారణను ఆలస్యం చేస్తున్నారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. జగన్ అక్రమాస్తుల కేసులన్నీ ప్రస్తుతం తెలంగాణ హైకోర్టు , సిబిఐ కోర్టుల్లో విచారణలో ఉన్నాయి. సుప్రీంకోర్టు విచారణను వేగవంతం చేయాలని ఆదేశించినప్పటికీ చురుకుగా ముందుకు సాగడం లేదు. అయితే సిబిఐ చార్జిషీటు దాఖలు చేసిన 13 ఏళ్ల తర్వాత ఇప్పుడు ఇడి ఆస్తులు జప్తు చేయడం చర్చనీయాంశంగా మారింది. అప్పట్లో కేసుల దర్యాప్తులు ఆగిపో యాయి. విదేశాల నుంచి సమాచారం కోసం దర్యాప్తు సంస్థలు ప్రయత్నించాయని చెబుతారు. ఇటీవలి కాలంలో కోర్టుల్లో ట్రయల్ కూడా జర గడం లేదు. అనూహ్యంగా ఇడి నిర్మయం తీసుకోవడంతో ఇక నుంచి కేసుల విచారణ ఊపందుకుంటుందని పలువురు భావిస్తున్నారు.

# పుప్పాలగూడ పరిసరాల్లో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్

- 5 లక్షల మంది యువతకు ఉపాధి ప్రభుత్వ లక్ష్యం
- మొదటి దశలో ఏర్పాటు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన సమావేశమైన మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**హైదరాబాద్,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** పుప్పాలగూడ పరిసరాల్లో సుమారు 450 ఎకరాల్లో మొదటి దశలో ఐటి నాలెడ్జ్ హబ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, పరిశ్రమల, రెవెన్యూ శాఖ కీలక అధికారులతో వారు సమావేశం నిర్వహించారు. పుప్పాల గూడ పరిసరాల్లో ఎమ్మెల్యే లు, ఎంపీలు, ఐఏఎస్ అధికారుల కోసం ప్రభుత్వం గతంలో స్థలాలు కేటాయించింది. వీరితోపాటు రెవిన్యూ అధికారులు, స్పెషల్ పోలీస్ మ్యూచువల్ కో-ఆపరేటివ్ సొసైటీ తదితర సొసైటీలకు సుమారు 200 ఎకరాలకు పైచిలుకు భూమిని ప్రభుత్వం కేటాయించింది. పుప్పాలగూడ పరిధిలో సొసైటీలకు కేటాయించిన భూములను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అధికారులు సబ్ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ భూమికి పక్కనే ఇండస్ట్రియల్ కార్పొరేషన్ కు సంబంధించిన సుమారు 250 ఎకరాల విస్తీర్ణం ఉన్నట్లుగా అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. మొత్తంగా మొదటి దశలో ఐటి నాలెడ్జ్ హబ్ అభివృద్ధికి సుమారు 450 ఎకరాలు అందుబాటులో ఉంది అని చెప్పారు. మొదటి దశలో ఏర్పాటు చేయబోతున్న ఐటీ హబ్ ద్వారా ఐదు లక్షల మంది యువతకు ఉపాధి లభిస్తుందని అధికారులు మంత్రుల బృందానికి సూచించారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హయాంలో హైటెక్ సిటీకి శంకుస్థాపన జరిగింది, ఆ తర్వాత నాలెడ్జ హబ్ ఏర్పాటయింది, ఆ తర్వాత ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ రూపు దిద్దుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగాల్లో వచ్చిన ప్రతి మార్పులో హైదరాబాద్ భాగస్వామి అయిందని, ఇప్పుడు కూడా ఐటీ రంగంలో ఏ I టెక్నాలజీలో వేగంగా వస్తున్న మార్పును హైదరాబాద్ అందిపుచ్చుకోవాలని మంత్రుల సబ్ కమిటీ నిర్ణయించింది. హైదరాబాద్ ఆర్థిక అభివృద్ధిలో సుస్థిర స్థానాన్ని ఇప్పటికే సాధించింది, హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకోవడం సాధ్యం కాదని ఆర్థికవేత్తలు స్పష్టం చేసిన విషయాన్ని మంత్రులు చర్చించారు. అభివృద్ధిని కొనసాగించే క్రమంలో పుప్పాలగూడలో 450 ఎకరాల్లో నాలెడ్జ్ హబ్ అభివృద్ధి చేస్తూ దశాబ్దాలుగా కొనసాగుతున్న హైదరాబాద్ ప్రగతిని వేగవంతం చేయాలని నిర్ణయించారు.

# ఇలా నిర్ణయం.. అలా అమలు: విమర్శకుల నోళ్లకు తాళం!

**అమరావతి, ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** అమరావతి రాజధాని విషయంలో విమర్శకుల నోళ్లకు తాళం వేసేలా చంద్రబాబు ప్రభుత్వం సంచలన దిశగా అడుగులు వేసింది. ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటే.. అమలు చేసేందుకు కొంత సమయం పడుతుంది. ఇది సహజం. యంత్రాంగంలో కదలిక, నిర్ణయాల తీరు వంటివి ఆధారంగా సదరు కార్యాచరణ ఉంటుంది. అయితే.. అమరావతి రాజధానిలో ఐకానిక్ భవనాల నిర్మాణా నికి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను 24 గంటలు కూడా గడవకముందే.. అమలులోకి వచ్చాయి. మంగళవారం రాష్ట్ర మంత్రి వర్గం.. అమరావతి నిర్మాణాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన భేటీ అయిన మంత్రి వర్గం.. ఐకానిక్ టవర్లను నిర్మించేందుకు ఆమోద ముద్ర వేసింది. అంతే.. తెల్లవారేసరికి అంటే.. బుధవారానికి అధికారులు కార్యాచరణ ప్రకటించారు. కీలకమైన సచివాలయం, హైకోర్టు, ఉన్నతాధికారుల కార్యాలయాలకు సంబంధించిన భవన నిర్మాణాలకు క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ(సీఆర్ డీఏ) టెండర్లను పిలిచింది. సచివాలయానికి 4 టవర్లు, ఉన్నతాధికారుల(హెచ్‌వోడీ) కార్యాలయానికి ఒక టవర్ కు సంబంధించి టెండర్లను ఆహ్వానించింది. వీటిలో పాల్గొనే వారు.. సంబంధిత నిబంధనలకు లోబడి వ్యవహరించాలని పేర్కొంది. ఈ రెండు టెండర్ల సీల్డ్ బిడ్లను కూడా.. వచ్చే నెల 1న తెరవనున్నారు.



**ఏయే టవర్‌కు ఎంతెంత ఖర్చు..** హెచ్‌వోడీ టవర్ నిర్మాణానికి రూ.1,126 కోట్లు, సచివాలయం 1, 2 టవర్ల కోసం రూ.1,897 కోట్లు., సచివాలయం 3, 4 టవర్ల కోసం రూ.1,664 కోట్లు., మొత్తంగా 5 టవర్ల నిర్మాణానికి రూ.4,668 కోట్లను ఖర్చు చేయనున్నారు.

**ఎన్నెన్ని అంతస్థులు..?** నిర్మించబోయే ఐకానిక్ టవర్లకు ముందుగానే అనుకున్న ప్రకారం.. అంస్థులను కూడా నిర్ణయించారు. దీని ప్రకారం.. ఉన్నతాధికారులు ఉండే హెచ్‌వోడీ టవర్‌ను 45 అంతస్థులతో నిర్మిస్తారు. సచివాలయానికి సంబంధించిన 4 టవర్లను ఒక్కొక్కటి 40 అంతస్థులతో నిర్మిస్తారు. వీటి నిర్మాణానికి రెండున్నరేళ్ల గడువు విధించారు. అత్యధికంగా మరో ఆరు మాసాలు పొడిగించే వెసులుబాటు ఉంది.

# కేంద్ర మంత్రి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు అరుదైన గౌరవం



**అమరావతి,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అరుదైన గౌరవం దక్కింది. యంగ్ గ్లోబల్ లీడర్స్ అవార్డుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఎంపికయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా 50 దేశాలకు చెందిన 116 మందిని ఈ అవార్డుకు ఎంపిక చేసింది WEF. 40 ఏళ్ల లోపు వయస్సు ఉండి వేర్వేరు రంగాల్లో తమదైన ముద్ర వేసి, ప్రపంచ స్థితిగుతల అభివృద్ధికి కృషి చేసే యువకులకు ఏటా యంగ్ గ్లోబల్ లీడర్స్ అవార్డుల ప్రదానం చేయనుంది. రామ్మోహన్ నాయుడుతో పాటు భారత్ నుంచి యంగ్ గ్లోబల్ అవార్డుకు ఎంపికయ్యారు ఏడుగురు. ఇందులో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉన్నారు. యంగ్ గ్లోబల్ లీడర్స్ అవార్డుకు ఎంపికైన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రపంచవ్యాప్తంగా 50 దేశాలకు చెందిన 116 మందిని ఈ అవార్డుకు ఎంపిక చేసిన WEF. 40 ఏళ్లలోపు వయస్సు ఉండి వేర్వేరు రంగాల్లో తమదైన ముద్ర వేసి, ప్రపంచ స్థితిగుతల అభివృద్ధికి కృషి చేసే యువకులకు ఏటా యంగ్ గ్లోబల్ లీడర్స్ అవార్డుల ప్రదానం రామ్మోహన్ నాయుడుతో పాటు భారత్ నుంచి యంగ్ గ్లోబల్ అవార్డుకు ఎంపికైన ఏడుగురు.

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడికి అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు

**అమరావతి,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రతిష్ఠాత్మక వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (WEF) 'యంగ్ గ్లోబల్ లీడర్' (YGL)-2025 గా ఎంపికైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఆయన రామ్మోహన్ నాయుడికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రామ్మోహన్ నాయుడికి లభించిన ఈ అంతర్జాతీయ గుర్తింపు పట్ల చంద్రబాబు స్పందిస్తూ, ఇది రామ్మోహన్ నాయుడి అంకితభావం, కృషి, దార్శనికతకు లభించిన సరైన గౌరవమని కొనియాడారు. "యువ వయసులోనే రాజకీయాల్లోకి వచ్చి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, అతి చిన్న వయ సులోనే కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి, ఇప్పుడు ప్రపంచ వేదికపై 'యంగ్ గ్లోబల్ లీడర్'గా గుర్తింపు పొందడం తెలుగువారందరికీ గర్వకారణం" అని పేర్కొన్నారు. రామ్మోహన్ నాయుడి నాయకత్వ లక్షణాలు, ప్రజాసేవ పట్ల నిబద్ధత యువతరానికి స్ఫూర్తిదాయకమని ఆయన ప్రశంసించారు. ఈ గుర్తింపుతో రామ్మోహన్ నాయుడు దేశానికి, రాష్ట్రానికి మరింత సేవ చేసేందుకు ఉత్తేజితుడవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేయడంలో కీలక పాత్ర పోషించాలని చంద్రబాబు ఆకాంక్షించారు.

# తెలంగాణ సంస్కృతి, చారిత్రక వైభవం చాటి చెప్పేలా మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించాలి

- ప్రపంచ సుందరి పోటీల నిర్వహణపై మంత్రి జూపల్లి సమీక్ష



**హైదరాబాద్,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** తెలంగాణ సంస్కృతి, చారిత్రక వైభవం చాటి చెప్పేలా మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. గురువారం బేగంపేటలోని టూరిజం ప్లాజాలో ప్రపంచ సుందరి పోటీల నిర్వహణపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. విశిష్ట సంస్కృతులకు కొలువైన తెలంగాణ వైభవం ఒక్క హైదారాబాద్ నగరంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ప్రాంతాల్లో నిక్షిప్తమై ఉందని, ఆయా ప్రాంతాలకు ప్రపంచ దేశాల సుందరీమణులను తీసుకెళ్లి వాటి గొప్పతనాన్ని వివరించాలని అన్నారు. తెలంగాణ పర్యాటక ప్రాంతాలు, ఆధ్మాత్మిక క్షేత్రాలు, చారిత్రక కట్టడాలను ప్రపంచానికి పరిచయం చేసే వేదికగా అందాల పోటీలను సద్వినియోగం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. విదేశీ పర్యాటకులను ఆకర్శించడం ద్వారా పర్యాటక రంగ అభివృద్ధి తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 20కి పైగా వేదికల్లో వివిధ కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వివరించారు. వివిధ వేదికల్లో వేడుకలు నిర్వహిస్తున్నందున ఆయా ప్రభుత్వ విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని సుచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలను ఇందులో భాగాస్వాములను చేయాలన్నారు. ఈ సమీక్షలో పర్యాటక శాఖ సెక్రటరీ స్మితా సబర్వాల్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, పర్యాటక శాఖ డైరెక్టర్ జెండాగే హనుమంత్ కొండిబా, క్రీడా ప్రాధికార సంస్థ ఎండీ సోని బాలదేవి, యుజవన సర్వీసుల శాఖ డైరెక్టర్ వాసం వెంకటుశ్వర్లు, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.

# సంఘటితశక్తిగా విజయా డైరీ

### - చైర్మన్ చలసాని ఆంజనేయులు



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** వీరవల్లి కృష్ణా మిల్క్ యూనియన్ కామదేనులో బుధవారం జరిగిన దాసాంజనేయ ప్రతిష్ట వైభవంగా జరిగిందని అది మీ అందరి సహకారంతోనేనని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు, గురువారం సాయంత్రం వీరవల్లి కామదేను లో. జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ దాసాంజనేయ ప్రతిష్ట మహెూత్సవానికి అనేకమంది ప్రముఖులు హాజరయ్యారని వారందరికీపేరుపేరున కృతజ్ఞతలు తెలియజేసారు, కృష్ణా , గోదావరి జిల్లాలలోని 1200 గ్రామాల నుండి 25,000 వేల మంది కృష్ణా మిల్క్ యూనియన్ రైతులు, సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్లు, అభిమానులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఇంతకంటే నాకేం కావాలని అన్నారు అందరి ఆశీర్వాదాంతో నేనింతటి వాడినయ్యానని అన్నారు, ప్రతి నిముషం ప్రజల్లో ఉండాలనేది నా ఆలోచన అని. అన్నారు, ఇదే స్ఫూర్తితో రైతాంగానికి వెన్ను దన్నుగా ఉండాలానేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన అని అదే స్ఫూర్తితో తాను రైతాంగానికి 100 శాతం సేవలందిస్తానని అన్నారు.

## కిడ్నీ భాదితునికి గుడ్ సీడ్ ఫౌండేషన్ రూ.50 వేలు ఆర్థిక సాయం



**అమలాపురం,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** అల్లవరం మండలం దేవగుప్తం, అరవచెరువు గ్రామానికి చెందిన పోతుమూడి ప్రేమ్ చంద్ కు రెండు కిడ్నీలు పాడై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు కిడ్నీ బాధితుడు ప్రేమ్ చంద్ వైద్యానికి ఆర్థిక సాయం అందించారు. అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావు రూ.50 వేలు చెక్కును ప్రేమ్ చంద్ కు అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావుకు ప్రేమ్ చంద్ అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వైసిపి నాయకులు సాధనాల శ్రీను,నేలపూడి సుగంధ కుమార్,కంచర్ల జాన్సన్,రొక్కాల బాబ్జీ, పోతుమూడి అభి, పందిరి సుబ్బరాజు,నేరేడుమిల్లి శ్రీనివాసరావు, దాకారపు బాలాజీ,నాగాబత్తుల రాంబాబు,కటికిదల రెడ్డి, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 20వ తేదీన మెగా ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

● రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** స్వర్ణాంధ్ర విజన్ -2047 సాధకులు, నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బాబు నాయుడు 75వ పుట్టినరోజు పురస్కరించుకొని మీ ఆరోగ్యం- మా బాధ్యత అనే నినాదంతో "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" ఆధ్వర్యంలో ఈ నెల ఏప్రిల్ 20న ఉదయం 9 గంటలకు రామచంద్రపురం వివిఎం ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రులైన అపోలో, మెడీ కవర్, మెడ్ వే సంజీవని, అగర్వాల్ కంటి ఆసుపత్రి తదితర ఆసుపత్రుల నుంచి వైద్యులు పాల్గొని ఉచిత వైద్య సేవలు,ఉచితంగా మందులు అందిస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులతో పాటు, ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులకు, స్త్రీల( గైనిక్ ) సమస్యలకు నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ వైద్య శిబిరంలో ఈసీజీ, టు డి ఎకో, బిపి, షుగర్ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నవ్యాంధ్రప్రదేశ్ కు ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్టు మంత్రి సుభాష్ ఈ సందర్భంగా తెలిపారు.

## కన్వర్టెడ్ భూములు పరిశీలించిన ఆర్డీవో మాధురి



**విస్సన్నపేట,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని చంద్రుపట్ల గ్రామంలో వేసిన రియల్ ఎస్టేట్ వెంచర్ కు సంబంధించి భూమి కన్వర్షన్ నాలా పత్రాలను భూమిని తిరువూరు ఆర్డిఓ మాధురి పరిశీలించారు. పుట్రేల గ్రామ పరిధిలో మిల్లు సంబంధిత రికార్డులు పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. చంద్రుపట్ల ,పుట్రెల పి పి సి సెంటర్లను ఆర్డిఓ తనిఖీ చేశారు.మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి ఆర్ ఐ సుజాత సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## షేక్ కలీషా కుటుంబానికి న్యాయం చేయండి

- ఏపీ ఎన్‌జీజీవో నేతలు డీఎస్ఎన్ రెడ్డి, పి.రమేష్



**విజయవాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** పంచాయతీరాజ్ డిపార్టుమెంటులో పనిచేసి మరణించిన షేక్ కలీషాకు న్యాయపరంగా రావాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలను మంజూరుచేసి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని ఏపీ ఎన్జీజీవో నేతలు జిల్లా పంచాయతీ అధికారిణి పి.లావణ్య కుమారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి పి.రమేష్‌లు డీపీవోతో మాట్లాడుతూ పంచాయితీరాజ్ డిపార్ట్మెంట్‌లో ఫిట్టర్ గా 1981లో చేరిన కలీషా 2005లో పదవీ విరమణ చేసి 2024లో మరణించారని , వీరి సర్వీస్ కాలంలో సర్వీస్ రెగ్యులర్ కాలేదని తెలిపారు. కలీషా సర్వీసును సరైన విద్యార్హతలు లేవని రెగ్యులర్ చేయలేదని అప్పటి అధికారులు, సిబ్బంది సరైన సమాచారం పైఅధికారులకు పంపకపోవడం వల్ల రెగ్యులర్ కాలేదని వారి కుటుంబ సభ్యులు విద్యార్హత పత్రాలతో ఎన్జీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.విద్యా సాగర్ వద్దకు వచ్చి చెప్పగా దస్త్రాన్ని పరిశీలించి కలీషా కుటుంబానికి న్యాయం జరిగేటట్లు చూడాల్సిందిగా సమస్యను డీపీవో దృష్టికి తీసుకెళ్లారు. ఎన్‌జీజీవో నేతల విజ్ఞప్తిపై డీపీవో లావణ్య కుమారి స్పందిస్తూ అన్ని విషయాలను విచారించి పూర్తి వివరాలను ఉన్నతాధికారులకు పంపి కలీషా కుటుంబానికి న్యాయం చేస్తామని తెలిపారు. డీపీవోను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి పి.రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.రమణ, మహిళా కార్యదర్శి శివలీల, విజయవాడ నగర అధ్యక్షులు సీవీఆర్ ప్రసాద్, సిటీ మహిళా కార్యదర్శి విజయశ్రీ ఉన్నారు.

## ప్రేక్షకులను రంజింపచేసిన ద్వారబంధాల చంద్రయ్య నాయుడు నాటిక







**విజయవాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** నభూతో నభవిష్యతే అన్న చందాన ద్వారబంధాల చంద్రయ్య నాయుడు నాటికలోని పాత్రదారులు అందరూ పోటీ పడి నటించడం ప్రేక్షకులను రంజింపచేసింది. పేద ప్రజలను ఆదుకునే పాత్రదారి చంద్రయ్య నాయుడు చేసే మంచిపనులను చూసి సహించలేని బ్రిటీషు ప్రభుత్వ దొరలు అంతమొందించాలనే కథ అంశంతో రసవత్తరంగా సాగే నాటిక ప్రతి ఒక్కరిని అలరింపచేసింది. చంద్రయ్య నాయుడు పాత్రదారి ఆర్. వి. ఎల్. నరసింహారావు తన విశ్వరూపాన్ని ప్రదర్శించగా కరణం పాత్రదారి నరహరశెట్టి ప్రసాద్ ఆయనతో పోటీపడి నటించారు. నాగన్న దొర పాత్రదారి నాగేశ్వరరావు, ఏనుగుల వెంకటస్వామిగా మట్టా రాజా, పర్వీన్ దొర పాత్రదారి నాగసాయి, లక్ష్మణస్వామి పాత్రలో శాంతి శ్రీనివాసరరావు, నాగన్న దొర కూతురి పాత్రలో జెనీషా, కన్నీపిల్ల పాత్రలో కుసుమ లు ఎవరికి ఇచ్చిన పాత్రలో వారు ఇమిడిపోయి పోటీపడి నటించడం ప్రేక్షకులను రంజింపచేసింది. సందర్భానికి తగిన విధంగా వంగా వంశీ అందించిన వీరగేయాలుప్రేక్షకులను ఉత్తేజపరచాయి. నిర్వహణ బాధ్యతలు పి. వి. సత్యనారాయణ తీసుకోగా నాటకానికి సూత్రాదారి, దర్శకులు పి. కృష్ణహితేష్ తన ఆలోచనలకు అనుగుణంగా నాటకాన్ని నడిపించడంలో సఫలి కృత్తులయ్యారు. చిన్నారులు, పోలీస్ పాత్రదార్లు కూడా ప్రేక్షకులను మెప్పించారు. బుధవారం రాత్రి విజయవాడ లోని కందుకూరి వీరేశలింగం కళా వేదికలో నిర్వహించిన చంద్రన్న వజ్రోత్సవ వేడుకల నిర్వాహకులు పసుపులేటి వెంకటరమణ, పద్మావతి దంపతులను ద్వారబంధాల చంద్రయ్య నాయుడు నాటిక లోని నటులను సీనియర్ జర్నలిస్ట్ అజయ్, డాక్టర్ పామర్తి లీలావతి దంపతులు దుశ్శాలవాలతో సత్కరించారు.

## బ్రాహ్మణ సామాజిక వర్గంలో మణిపూస మన బుడ్డయ్య



**విస్సన్నపేట,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** రాజకీయ పార్టీలకు అధికారం వచ్చాక ఓవర్ నైట్ భుజాన కండువా వేసుకొని పార్టీ ఫండ్ కోటి ఇస్తాం రెండు కోట్లు ఇస్తాం అంటూ నామినేటెడ్ పోస్టుల కొరకు ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన మేమున్నాం అంటూ వచ్చేవారు ఉంటూనే ఉంటారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఈనాటి వరకు 100 ఎకరాల భూములను పార్టీ సేవకు నాటి ఎన్టీఆర్ నుండి నేటి చంద్రన్న సువర్ణ పరిపాలన వరకు ప్రజల కొరకు ప్రజల చేత ప్రజలే ఎన్నుకునే ఈ ప్రజాస్వామ్యంలో గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షుడు గానే కాక ఏ పదవి లేని సమయంలో కూడా సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడుగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో అన్ని రాజకీయ పార్టీలు పెద్దలతో పాటు ఐఏఎస్ ఐపిఎస్ ల వంటి వాడితో కూడా స్నేహ పూరిత సంబంధ బాంధవ్యాలు కలిగిన వ్యక్తిగా ఆయన మొదటి స్థానంలో ఉంటారు అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని సర్వత్రా అనుకుంటున్నారు. బ్రాహ్మణ సామాజిక వర్గంలో మణిపూస వంటి వ్యక్తి బుడ్డయ్యని అందరూ గర్విస్తున్నారు .ప్రస్తుత టిడిపి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సారాధ్యంలో నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా అమరావతి రాజధానిగా సుపరిపాలన అందిస్తూనే మరోవైపు విశిష్ట సేవలకు గుర్తింపుగా నామినేటెడ్ పోస్టులు ఇచ్చే లక్ష్యంలో భాగంగా బ్రాహ్మణ సామాజిక వర్గానికి అందించే తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్ పోస్టు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు అలియాస్ బుడ్డయ్యను వరించితే ఉభయ తెలుగు రాష్ట్రాలలో హర్షించే వారి సంఖ్య అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏపీ ప్రభుత్వం బ్రాహ్మణ నాయి బ్రాహ్మణ సామాజిక వర్గాలలో రెండు డైరెక్టర్లు తిరుమల తిరుపతి దేవస్థానం పరి పరిధిలో ఇచ్చేందుకు ముందడుగు వేయడంతో బ్రాహ్మణ సామాజిక వర్గానికి సంబంధించి మన బుడ్డయ్యకు డైరెక్టర్ పదవి వరిస్తోందని ఆయన అభిమానులు అనుకోవటం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు. ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం నరసాపురం గ్రామంలో ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలకు స్థలం ఇవ్వటమే కాకుండా రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు ఇటీవల లక్షల రూపాయల ఖర్చుపెట్టి అన్ని ప్లే గ్రౌండ్స్ కు గురుకుల పాఠశాల తో పాటు హైస్కూల్ నందు కూడా మౌలికవస్తులు అణువుగా కల్పించడం ఈ విషయమై విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని (చిన్ని )శివనాద్ ప్రశంసించడం అందరికీ తెలిసిందే. అంతేకాకుండా ఇటీవల నరసాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జరిగిన సభలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు బుడ్డయ్య సేవలు మరపురానివి మరువలేనివి మహోన్నతమైనవి అని చెప్పడం జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం బ్రాహ్మణ సామాజిక వర్గం కోటాలో ఇచ్చే డైరెక్టర్ కు అన్ని రకాల క్వాలిఫికేషన్ ఉన్న ఏకైక వ్యక్తి డైరెక్టర్ ఒకే ఒక్కడు అని సర్వత్రా వినిపిస్తుంది. తిరుమల తిరుపతి దేవస్థానంలో రెండు డైరెక్టర్లు బ్రాహ్మలకు నాయి బ్రాహ్మలకు కావున బ్రాహ్మణ సామాజిక వర్గంలో 300 కోట్లకు పైగా విలువచేసే 100 ఎకరాల భూములను అమ్మి 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి విశేష సేవలు అందించిన వారిలో ఆయనదే ప్రథమ స్థానం కావున టిడిపి గుర్తిస్తూ బ్రాహ్మణ డైరెక్టర్ గా అగ్ర తాంబూలం ఇప్పిస్తూ వెంకన్న సేవకు డైరెక్టర్ హోదాను కల్పించవలసిందిగా మనసా వాచా కర్మణా అంతఃకరణ శుద్ధిగా ఆత్మ ప్రబోధానుసారం బ్రాహ్మణ సమాజం తోపాటు బుడ్డయ్య అభిమానులు టిడిపి అధిష్టానాన్ని వేడుకుంటున్నారు. మూడు కోట్ల రూపాయల నిధులతో దాతల సహకారంతో దేశంలో మూడవ శ్రీ సూర్య లక్ష్మీనారాయణ స్వామివారి దేవాలయం నిర్మించి బ్రాహ్మణోత్తములుగా చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోనున్నారు మా బుడ్డయ్యని అందరూ అనుకుంటున్నారు. 100 ఎకరాల ఆస్తులను అమ్మి టిడిపి పార్టీ తరపున ప్రజలకు సేవలు చేసిన వారికి అవార్డులు ఇస్తే నిస్వార్థపరుడు కులమత రాజకీయాలకు అతీతంగా నగదు విద్యా వైద్య స్థిర చర ఆస్తుల రూపంలో వితరణ అందించిన ఏకైక సేవలకు బ్రాండ్ అంబాసిడర్ గా ఆయన నిలుస్తారని ఉత్తమ సేవ నాయకుడు ప్రప్రథమ ఉత్తమ సేవ అవార్డు ఆయనకే దక్కుతోందని దశ దిశల వెంకన్న సన్నిధిలోని ఘంటారావాల శబ్దాలు వంటి శ్రావ్య సంగీత ఆశీస్సులు కోసం వెంకన్న సేవకు చంద్రన్న డైరెక్టర్ ఇచ్చే ఆశీస్సులు కొరకు తీపి మాటలు వినేందుకు అందరూ వేచి ఉన్నారు.

## సొంత ఇంటి కలల సహకారంకు తొలివిఘ్నం ఎవరు?



**విస్సన్నపేట,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** సొంత ఇంటి కలల సహకారం కొరకు పేదవాడు ఇంటి నిర్మాణం చేయాలంటే తొలి విఘ్న%శీ%గా మేరువా మట్టి అనుమతులు లేకపోవడమేనని సర్వత్రా వినిపిస్తుంది. సప్లై తక్కువగా ఉండి డిమాండ్ ఎక్కువగా ఉంటే ధర పెరుగుతోంది అన్న ఆర్థిక శాస్త్రవేత్త ఆడమ్ స్మిత్ ఎకనామిక్ థియరీ అనుసరించి ప్రభుత్వ పరంగా అనుమతులు ఇవ్వకపోవడంతో సప్లై తక్కువగా ఉండటంతో డిమాండ్ పెరగడంతో ఆటోమేటిక్ గా దాని ప్రభావం ధరపై చూపడంతో వెయ్యి రూపాయల వరకు మట్టి కొన్నిచోట్ల ధర పలుకుతున్నది.అర్ధరాత్రి సమయాలలో మట్టి తోలకాలు జరిగే పరిస్థితి కొన్ని చోట్ల జరుగుతున్నట్లు పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. వాస్తవానికి ఇంటి నిర్మాణ సమయంలో తొలుత మేరువ మట్టి అవసరాన్ని బట్టి ఇంటి నిర్మాణ ప్రాంతంలో నింపుకున్న తర్వాత ఇతర నిర్మాణపు పనులు చేస్తూ ఉండటం సహజంగా జరుగుతూ ఉంటుంది. కొన్ని ప్రాంతాలలో 180 రూపాయలకు మట్టి సరఫరా జరుగుతుంటే మరికొన్ని ప్రాంతాలలో 950 రూపాయల వరకు ట్రాక్టర్ మట్టి సరఫరా జరుగుతోందని అనుకుంటున్నారు. టాక్టర్ల కన్నా టిప్పర్ల ద్వారా వచ్చే మట్టి లాభచాటిగా కానవస్తుంది ఉచిత ఇసుక సరఫరా జరుగుతున్న సాంకేతికతపై ఆన్లైన్ కొనుగోలుకు అనుభవం లేకపోవడంతో స్థానిక ప్రాంతాలకు వస్తున్న ఇసుకను కొనుగోలు చేసుకునేందుకు కొందరు ఇష్టపడుతున్నారు. అదే సమయంలో ప్రభుత్వ పరంగా అక్రమంగా ఇసుక సరఫరాదారుల పై దాడులు జరిపి వాల్టా చట్టం ఉండటంతో ఇసుక బ్లాక్ మార్కెట్ వైపు అడుగులు వేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.ప్రభుత్వ పరంగా అనుమతులు ఉన్నా లేకున్నా వెంచర్లకు సరఫరా అవుతున్న మేరువ మట్టి గృహ నిర్మాణ శాఖ రుణం పై ఆధారపడి ఇంటి నిర్మాణం చేసుకునే పేదవాడికి ఇసుక మేరువా మట్టి కొనుగోలుకు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ప్రభుత్వపరంగా ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో అంచనా వేయించి ఉచితంగా సరఫరా చేయించాలని సంబంధిత ఖర్చులు లెక్కించి గృహ నిర్మాణ శాఖ బిల్లులలో తగ్గించుకునే విధంగా సదా అవకాశాన్ని ప్రతి పేదవాడికి సొంత ఇంటి కలల సహకారం కొరకు పథక రచన చేసి నాడు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు పద్మశ్రీ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు కల్పిస్తానన్న కూడు గుడ్డ నీడ అంశాలను అందించే లక్ష్యంగా ఆదుకోవాలని సర్వత్రా విజ్ఞప్తి చేస్తున్నారు.

## రామచంద్రపురంలో "చంద్రన్న ఉద్యోగ భవన్

● రాష్ట్రంలోనే తొలిసారిగా ఏప్రిల్ 20న ఏర్పాటు ● మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలల సాకారం నిరుద్యోగ నిర్మూలన దిశగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నూతన కార్యక్రమానికి రాష్ట్రంలో తొలిసారిగా శ్రీకారం చుట్టారు. తన నియోజకవర్గం రామచంద్రపురంలో "చంద్రన్న ఉద్యోగ భవన్" కార్యాలయాన్ని ఈనెల 20న ప్రారంభించి నిరుద్యోగులకు తక్షణం ఉద్యోగ అవకాశం కల్పించే దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 300 కంపెనీలతో అవగాహన ఒప్పందం చేసుకుని పదవ తరగతి నుంచి పీజీ వరకు చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించే దిశగా రాష్ట్రంలోనే తొలిసారిగా "చంద్రన్న ఉద్యోగ భవన్" ఏర్పాటు చేసినట్టు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ నిరుద్యోగాన్ని రూపుమాపే ఉన్నత ఆశయంతో, సీఎం చంద్రబాబు ఆశయానికి అనుగుణంగా,ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన రామచంద్రపురం నియోజవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. చదువుకుని ఉపాధి అవకాశాలు లేనివారికి ఉపాధి కల్పించడమే ఈ 'చంద్రన్న ఉద్యోగ భవన్ ' కర్తవ్యం అన్నారు.ఈ చంద్రన్న ఉద్యోగ భవన్ నిరంతరం అందుబాటులో ఉండి పనిచేస్తుందన్నారు. నిరుద్యోగులు నేరుగా తమ వివరాలతో ఉద్యోగ భవన్ కు వెళ్లి ఉపాధి అవకాశం పొందవచ్చు అన్నారు. సీఎం చంద్రబాబు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రానికి సుమారు 8లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని,వీటి ద్వారా సుమారు మూడు లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందన్నారు. రాష్ట్రంలో నూతన పరిశ్రమల ఏర్పాటు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు ముందుకు వేస్తుంది అన్నారు. అలాగే చిన్న, సూక్ష్మ,మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు (ఎం ఎస్ ఎం ఈ) ద్వారా నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పిస్తున్నామన్నారు. నిరుద్యోగులు లేని నియోజకవర్గంగా రామచంద్రపురంను తీర్చిదిద్దాలనే ముఖ్య ఆశయంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ స్థాపించి ఇప్పటికే పలు జాబ్ మేళాలు, సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు మంత్రి సుభాష్ ఈ సందర్భంగా వెల్లడించారు.

## శనగపాడు రహదారి పై ప్రమాదకరమైన గుంత



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల పరిధిలో ని శనగపాడు గ్రామం శివారు లో ఉన్న వంతెనపై ప్రమాధాకర మైన గుంత ఏర్పడింది.ఈ మార్గం గుండా శనగపాడు నుంచి పెనుగంచిప్రోలు గ్రామాలకు నిత్యం రాక పోకలు కొనసాగుతువుంటాయి.రాత్రి సమయంలో ఆ గుంత కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు అంటున్నారు. సంబందిత అధికారులు స్పందించి తగ్గు చర్యలు చేపట్టాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## కష్టాల్లో వున్న స్నేహితుడి ని ఆదుకున్న మిత్రులు



**పెడన,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** కష్టాల్లో ఉన్న స్నేహితుడిని అతని మిత్రులు ఆదుకున్న ఉదంతం ఇది. 1992-93 సంవత్సరంలో పెడన మండలం పెనుమల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో కలసి చదువుకున్న విద్యార్థులలో చోడవరం గ్రామానికి చెందిన దాసి తాతారావుకు బ్రెయిన్ స్ట్రోక్ వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తాయి. ఫలితంగా ఆర్థికపరమైన ఇబ్బందుల్లో పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న అతని సహచర స్నేహితులు వెంటనే స్పందించారు. కష్టాల్లో ఉన్న తమ మిత్రుడిని ఆదుకునేందుకు అంతా కలిసి మంచి ఆలోచన చేశారు.అందరూ కలిసి లక్ష రూపాయలు స్నేహితుల నుంచి సేకరించారు. ఇందులో 75 వేలు తాతారావు కూతురి పేరున బ్యాంకులో డిపాజిట్ చేసి మిగిలిన 25 వేల రూపాయల అతని చేతికి వైద్య ఖర్చుల నిమిత్తం అందించారు. గురువారం నాడు మిత్రులు స్వయంగా చోడవరం గ్రామం లోని తాతారావు నివాసానికి వెళ్లి ఆర్థిక సహాయాన్ని అందజేసి వచ్చారు. ఈ కార్యక్రమం లో శీరం ప్రసాద్ కాగిత నాగేశ్వరావు మట్టా శాంతి కేఈ కృష్ణవేణి సుంకర రాజ్యలక్ష్మి క వూసా వాసు పాశం నాగ శ్రీనివాసరావు బొల్లా సుజాత ఉప్పాల కృష్ణప్రసాద్ మాన్యం హరినారాయణ రవికుమార్ పామర్తి రాము నాగలక్ష్మి( అమ్ములు ) పోలగాని రాము జన్ను రాధరాణి సుచరిత శ్రీదేవి తదితరులు స్నేహితుడిని ఆదుకున్న వారిలో ఉన్నారు.

## గెలుపు-ఓటమి సమానంగా స్వీకరించాలి : జిల్లా ఎస్పీ బిందు మాధవ్



**కాకినాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** గెలుపు-ఓటమి సమానంగా స్వీకరించాలని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు.జేఎన్టీయూకేలో జరిగిన క్రీడా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీ పరీక్షలలో పాల్గొనే వారి సంఖ్యను చూసి భయపడుతున్నారని, కానీ ఉన్న ఉద్యోగాల్లో తనకు కావాల్సింది ఒకటేనని గుర్తు చేసుకుని, పోటీ పరీక్షలకు సంసిద్ధం అయ్యి విజయం సాధించాలన్నారు.క్రీడలు పోటీ తత్వాన్ని పెంచుతుందని, గెలుపోటములను సమానంగా స్వీకరించడం లాంటివి ద్వారా గ్రహించగలుగుతామన్నారు.క్రీడల ద్వారా ఆరోగ్యం, ఉల్లాసం కలుగుతాయని ప్రతి ఒక్కరు ప్రతిరోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో జేఎన్టీయూకే వైస్ ఛాన్సలర్ ప్రసాద్, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, క్రీడాకారులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం క్రీడలలో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు.

## రాధాకృష్ణన్ 50వ వర్ధంతి



**పోడూరు,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ ఆధ్వర్యంలో డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ 50వ వర్ధంతి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ యం సూర్య కుమార్ మాట్లాడుతూ రాధాకృష్ణన్ ఉప రాష్ట్రపతి గా, రాష్ట్రపతిగా భారత దేశానికి అమూల్యమైన సేవలందించుట ద్వారా ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మహనీయుడనీ, "ఉపాధ్యాయులు దేశంలో అత్యుత్తమ ఆలోచన గలవారు" అని విశ్వసించేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వీరవల్లి బాలాజీ మరియు విద్యార్థులు పాల్గొని రాధాకృష్ణన్ కి నివాళులర్పించారు.

## జడ్జి నరేష్ కు ఘన సన్మానం



**అమలాపురం,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** సన్మానం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రెండవ అదనపు జిల్లా జడ్జి వి.నరేష్ బదిలీ అయిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభ ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు , జడ్జీలు మాట్లాడుతూ విధి నిర్వహణలో నరేష్ అందించిన సేవలు మరువలేనివని, మృదువైన మనసుతో స్నేహ భావం కలిగిన వ్యక్తి అని,ఎన్నో పెండింగ్ కేసులను పరిష్కారంచడం లో చొరవ చూపారని, అదేవిధంగా ఆయన బదిలీపై వెళ్ళడం కొంత వరకు బాధాకరమైన గాని మరోసారి పదోన్నతి తో జిల్లా కు రావాలని ఆకాంక్షించారు.అనంతరం దుశ్శాలువాలు, మొక్కలు,గజ మాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు డి బి.లోక్, కుడిపూడి అశోక్,ఆజామ్,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు జంగా బాబూరావు, దేవరపల్లి శాంతి కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరిన సాయి, ఉపాధ్యక్షుడు పల్నాటి సుబ్రమణ్యం,జనరల్ సెక్రటరీ నందిక శ్రీనివాసరావు, సెక్రటరీ చిక్కం ఎస్ ఆర్ కె నాగేశ్వరరావు, లైబ్రరీ సెక్రటరీ గుండాబత్తుల బాల రవితేజ,ట్రెజరరీ సయ్యద్ అమీద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## నైజీరియా దేశం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్న కట్టెబోయిన శివకుమార్ యాదవ్




**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 17 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ కు చెందిన మేము సైతం మీకోసం ఫౌండేషన్ ను అంబేద్కర్ జయంతి సందర్భంగా మనం ఫౌండేషన్ ఇంటర్నేషనల్ వారు నిర్వహించినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉత్సవాల్లో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాలలో విద్యాదానం, అన్నదానం, రక్తదానం, చేయూత, పలు సేవా కార్యక్రమాలను చేస్తున్నటువంటి మేము సైతం మీకోసం ఫౌండేషన్ ఫౌండర్ ఆఫ్ చైర్మన్ నల్లగొండ జిల్లాకు చెందిన కట్టెబోయిన శివకుమార్ యాదవ్ ను గుర్తించి, ఆర్టీసీ ఎక్స్ రోడ్ సిటీ కల్చర్ ఆడిటోరియంలో గురువారం జరిగినటువంటి అంబేద్కర్ ఉత్సవాల్లో భాగంగా సెంట్రల్ మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, ప్రముఖ న్యూమరాలజిస్ట్ దైవజ్ఞ శర్మ, సింగర్ అర్చన, హీరో కిరణ్ చేతుల మీదుగా మన మేము సైతం మీకోసం ఫౌండేషన్ ఫౌండర్ ఆఫ్ చైర్మన్ కట్టెబోయిన శివకుమార్ యాదవ్ కు గుడ్ సమారిటన్ థియోలాజికల్ సెమినరీ ఇంక్ నైజీరియా యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. అలాగే అలాగే మేము సైతం మీకోసం ఫౌండేషన్ టీమ్ మెంబర్స్ అభ్యుదయ రాజ్, నాని నాయక్, వినయ్, సుధీర్ కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆపదలో ఉన్నవారికి అండగా మేము సైతం మీకోసం ఫౌండేషన్ ఉంటుందని అత్యవసరంగా ఎవరికైనా రక్తం అవసరం ఉంటే మేము సైతం మీకోసం ఫౌండేషన్ ఫోన్ నెంబర్ 6302200800 కు డయల్ చేసి సంప్రదిస్తే స్వచ్ఛందంగా రక్తదానం చేయబడునని తెలిపారు.

## క్రీడలు శారీరిక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ రాయదుర్గం గ్రామం లో తౌఫిక్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "గేమ్ ఆన్" బాక్స్ క్రికెట్ ను గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయి బాబా తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు.చక్కటి శారీరక సామర్థ్యం పెంపునకు క్రికెట్ దోహదపడుతుందన్నారు. అనంతరం స్థానిక యువకులతో కలిసి కాసేపు బ్యాటింగ్,బౌలింగ్ చేశారు.నేటి యువతరానికి క్రీడా ప్రాంగణాలు అందుబాటులో లేకపోవటం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులుసంజీవ, సుమన్,రంగస్వామి ,దుర్గ రామ్,ప్రవీణ్ ,క్రాంతి,యాదయ్య,నరేష్,దశరథ్, రజినీకాంత్,నరేందర్,సుధీర్,సలావుద్దీన్,ఈవెంట్ ఆర్గనైజర్ అర్జున్,స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



**కామారెడ్డి, ఏప్రిల్ 17 (వార్తాప్రభ)**కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మరియు చిన్న కొడప్గల్ గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు జొన్నలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు..రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని చెప్పారు.రైతుల తమ పంటను శుభ్రపరచి, ఆరబెట్టుకొని మార్కెట్ యార్డ్ కు తీసుకురావాలని, మద్దతు ధర రూ. 3371 కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్,పీఏసీఎస్ చైర్మన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్, మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నుంచి భారత్ గౌరవ ట్రైన్ యాత్ర!!

● పుణ్యక్షేత్రాలకు సమ్మర్ స్పెషల్ ప్యాకేజ్ ● ట్రైన్, బస్ జర్నీ, బోర్డింగ్, లాడ్జింగ్ వసతులు ● జనరల్ మేనేజర్ టూరిజం డి.ఎస్.జి.పి. కిషోర్




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 17 (వార్తాప్రభ ప్రతినిధి)**హైదరాబాద్ నుంచి భారత్ గౌరవ ట్రైన్ యాత్ర సమ్మర్ స్పెషల్ ప్యాకేజ్ అందుబాటులో ఉన్నాయని జనరల్ మేనేజర్ టూరిజం డి.ఎస్.జి.పి కిషోర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత రైల్వే క్యాటరింగ్ మరియు టూరిజం కార్పొరేషన్ ద్వారా భారత గౌరవ టూర్ పేరుతో ప్రత్యేకంగా దేశంలోని వివిధ పర్యాటక ప్రాంతాలను హైదరాబాద్ నుంచి పర్యటనకు ప్యాకేజీలు తయారు చేసిందని, వీటిలో ట్రైన్ జర్నీ బస్ జర్నీ హోటల్ భోజన ఖర్చులు, గైడ్ తో సహా సైట్ సీయింగ్ ఉంటాయని అన్నారు. భారత గౌరవ టూర్ లో భాగంగా హైదరాబాద్ నుంచి ఐదు ప్యాకేజీ లలో ప్రత్యేక ట్రైన్లు ఉన్నాయని తెలిపారు. మొదటి ప్యాకేజ్ కింద ఏప్రిల్ 23 నుంచి మే రెండు వరకు 9 రాత్రులు , 10 రోజులలో హరిద్వార్, రిషికేష్ వైష్ణవ దేవి, ఆనంద్ పూర్, నైనా దేవి, అమృత్ సర్ పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 18 వేల 150 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. రెండవ ప్యాకేజ్ కింద మే 8 నుంచి మే 17 వరకు 9 రాత్రులు , 10 రోజులలో వారణాసి, పూరి ,గయా, అయోధ్య, ప్రయాగ్ రాజ్ ,కోణార్క్ పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 16 వేల 800 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. మూడవ ప్యాకేజ్ కింద మే 22 నుంచి మే 30 వరకు 8 రాత్రులు , 9 రోజులలో అరుణాచలం, రామేశ్వరం, తంజావూర్, కన్యాకుమారి, త్రివేండ్రం , త్రిచి, మదురై పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 14 వేల 700 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. నాల్గవ ప్యాకేజ్ కింద జూన్ 4 నుంచి జూన్ 12 వరకు 8 రాత్రులు , 9 రోజులలో మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, త్రయంబకేశ్వర్, భీమశంకర్, ఘృష్ణేశ్వర్, ఎల్లోరా, మోహం, నాగ్ పూర్ పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 14 వేల 700 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. భారత రైల్వే సంస్థ నిర్వహిస్తున్న భారత గౌరవ టూర్ లో పాల్గొనాలి అనుకుంటే %ఽఽఽ.అతీఖీఙశీబతీఅంఎ.ఞశీఎ% వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో లేదా సికింద్రాబాద్ రోడ్డు లోని ఐ.ఆర్.సి.టి.సి, మూడవ ఫ్లోర్, ఆక్స్ఫర్డ్ ప్లాజా, సికింద్రాబాద్ నందు బుక్ చేసుకోవాలని, ఇతర వివరాలకు 04027702407, 9701360701, 9281495845, 9281495843, 9281030750, 9281030740 ఫోన్ నెంబర్లను అంత సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# సోనియా, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు!!

● రాజకీయంగా ఎదుర్కొనే శక్తి లేక కుట్రపూరిత పనులు ● గోదావరిఖనిలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన, రోడ్డుపై బైఠాయింపు ● దేశం కోసం త్యాగాలు చేసిన గాంధీ కుటుంబంపై కుట్రలు ● కాంగ్రెస్ వాదులమంతా ఒక్కటవుతాం.. బిజెపి కుట్రలను తిప్పికొడతాం ● కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సెక్రెటరీ పెద్దెల్లి తేజస్విని ప్రకాష్




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 17 (వార్తాప్రభ ప్రతినిధి)**నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం పట్టణ కాంగ్రెస్ నేతృత్వంలో గోదావరిఖనిలోని ప్రధాన చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్ పాల్గొన్నారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సెక్రెటరీ పెద్దెల్లి తేజస్విని ప్రకాష్ మీడియాతో మాట్లాడుతూ..... సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను రాజకీయంగా ఎదుర్కొనే శక్తి లేక బిజెపి కుట్రపూరితంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులను బనాయిస్తున్నదని తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. దేశం కోసం త్యాగాలు చేసిన గాంధీ కుటుంబంపై కుట్రలు చేస్తే కాంగ్రెస్ వాదులమంతా ఒక్కటవుతాం.. బిజెపి కుట్రలను తిప్పికొడతాం అని హెచ్చరికలు చేశారు. దేశంలో బీజేపీ విద్వేషాలను వ్యాపింపజేస్తుంటే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రేమను పంచుతున్నాడని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని, అక్రమాలపై ప్రశ్నించే వారిని ఈడీ, ఐటీ దాడులతో బెదిరించేందుకు ప్రయత్నిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ దిక్సూచి కేసీఆర్!!

● బిఆర్ఎస్ 14 ఏళ్ల పోరాటంతో తెలంగాణ రాష్ట్ర సాధన ● మారుమూల పల్లెలకు నల్లా నీరు ఇచ్చిన మహానేత కేసిఆర్ ● ప్రజా సమస్యల పరిష్కారం గులాబి ఎజెండా ● హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ● రజతోత్సవ వరంగల్ సభను విజయవంతం చేయండి ● ఊరు, వాడ, పల్లె, పట్టణం నుంచి ప్రజలు తరలిరావాలి ● రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్





**పెద్దపల్లి/ రామగుండం: ఏప్రిల్ 17 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ దిక్సూచి రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేరకు గురువారం నియోజకవర్గం పరిధిలోని మూర్మూర్ పంప్ హౌస్ వద్ద అంతర్గాం, పాలకుర్తి మండలాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో వరంగల్ లో 27వ తేదీన నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాల రజతోత్సవ సభ నేపథ్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మారుమూల పల్లెలకు నల్లా నీరు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం గులాబీ ఎజెండా అని అన్నారు. సుమారు ఏడాదిన్నర కాలం గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కన పెట్టిందన్నారు. హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై రోజు రోజులకు ప్రజల్లో విశ్వాసం కోల్పోతున్నదని అన్నారు. 14 ఏండ్లు పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించి.. అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దిన కేసీఆర్ నాయకత్వంలో 25 వసంతాల రజతోత్సవ సభను విజయవంతం చేయాలి అని ఊరు, వాడ, పల్లె, పట్టణం అని తేడా లేకుండా ప్రజలు, కార్యకర్తలను తరలించే బాధ్యత తీసుకోవాలి అని దిశా నిర్దేశం చేశారు.

# పాదయాత్రలో ప్రజా సమస్యలు తెలుసుకున్న కార్పొరేటర్ "రాగం"

**తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్, నెహ్రూనగర్,బాపునగర్ బస్తీలలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు,డ్రైనేజీ మరియు పలు సమస్యలపై సంబంధిత అధికారులతో,స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.స్థానిక ప్రజల నుండి వినతులు స్వీకరించారు. పారిశుధ్య పనులు క్రమంగా నిర్వహించడం లేదని,ఓపెన్ డ్రైనేజీ చెత్త నిండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, బస్తిల్లో పలు చోట్ల స్ట్రీట్ లైట్లు లేక చీకట్లో నడవాల్సిన పరిస్థితి నెలకొందని కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు.పలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోగా,మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని స్థానికులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...అధికారులకు, కాంట్రాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని,అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని కార్పొరేటర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి జీఎం బ్రిజేష్,డిజిఎం నరేందర్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు యాదా గౌడ్,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, రాజ్ కుమార్,శ్రీకాంత్,గఫర్, సాయికిరణ్ గౌడ్,మహేష్,సుధాకర్ రెడ్డి,నర్సింహా ,సత్యనారాయణ, నరసింహ,నర్సింహా రెడ్డి,దస్తగిరి,రజాక్,అలీ,శ్రీనివాస్, అశోక్,రేణు,రమేష్,నాగేశ్వర్రావు, రామకృష్ణ,శేషరావు,ప్రవీణ్,గౌతమ్,గిరిజ, లక్ష్మి,స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్

## భూ భారతిపై పూర్తి అవగాహన ఉండాలి!!

**పెండింగ్ సాదా బైనమాలకు మోక్షం**
**రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు**
**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**






**పెద్దపల్లి/ రామగుండం: ఏప్రిల్ 17 (వార్తాప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి-2025 చట్టంపై రెవెన్యూ అధికారులు, ప్రజలు, రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. ఈ మేరకు గురువారం ఎన్టీపిసి మిలీనియం హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టంలోని ముఖ్యాంశాలను వివరించారు. ఏవైన సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. న్యాయ సేవ సంస్థలు, ఇతర సంస్థలు, వ్యవస్థల ద్వారా పేదలకు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారికి, మహిళలకు ఉచిత న్యాయసహాయం, సలహాలు ఈ చట్టం ద్వారా అందించాలన్నారు. ముఖ్యంగా తహసీల్దార్లు చట్టంలోని ప్రతీ అంశంపై అవగాహన సాధించాలన్నారు. మ్యూటేషన్లు, జారీ చేసిన పాస్‌పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీవో లేదా కలెక్టర్‌కు అప్పీలు చేసుకునేలా రెండు అంచెల అప్పీలు వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. వారసత్వంగా సంక్రమించే భూముల మ్యుటేషన్ల విషయంలో నోటీసులు జారీ చేయాల్సిన ప్రక్రియపై సూచనలు చేశారు. ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500రూ ఫీజు చెల్లించాలని, భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజుతో పాసుబుక్ జారీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం తహశీల్దార్ ఈశ్వర్, రైతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## టీపీసీసీ చీఫ్ అధ్యక్షతన ఈ.డీ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 17 (వార్తాప్రభ)** : కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పై బిజెపి, నరేంద్ర మోడీ ఈడి పేరుతో రాజకీయ కక్ష సాధింపు ధోరణిని నిరసిస్తూ గురువారం హైదరాబాద్ ఈ.డి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో టీపీసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ఇంచార్జ్ సెక్రటరీ విశ్వనాథం, టీపీసీసీ టీపీపీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, ఎన్ . ఎమ్ .సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డివ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ నాయకులు, యువజన నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు, మైనారిటీ నాయకులు, మహిళ నాయకురాలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ దేవి అమ్మవారి వార్షికోత్సవం లో పాల్గొన్న మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు

**కామారెడ్డి, ఏప్రిల్ 17 (వార్తాప్రభ)**కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఎల్లంపేట్ గ్రామంలో శ్రీ లక్ష్మి దేవి అమ్మవారి 4వ వార్షికోత్సవంలో మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మిదేవి అమ్మవారి పూజలో పాల్గొని అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని,ప్రతి ఒక్కరికి ఆ తల్లి దీవెనలు లభించాలని కోరుకున్నారు.ఈ లక్ష్మి దేవి అమ్మ వారి సేవలో ,గ్రామస్తులు, నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం ఉమ్మడి ఎల్లంపేట గ్రామ పంచాయితీ నుండి నూతనంగా ఏర్పడిన ఒడ్డెర గూడెం తండా గ్రామ పంచాయతీ కార్యాలయంను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది.ఆయన సొంత నిధులతో గ్రామ ప్రజల కోరిక మేరకు నూతన గ్రామ పంచాయతీ లో ఒక హైమాక్స్ లైటింగ్ ను ఏర్పాటు చేయించి స్విచ్ బట్టన్ ఆన్ చేయడం జరిగింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని లోయపల్లి నర్సింగరావు కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ ఖాజా అలీ, సింగిల్ విండో చైర్మన్ పులచంద్ నాయక్,మాజీ సింగల్ విండో చైర్మన్ ప్రభాకర్ రెడ్డి కామారెడ్డి మాజీ కౌన్సిలర్ రామ్మోహన్,మాజీ ఎంపీటీసీ రేన- చంద్రు నాయక్,మాజీ సర్పంచ్ లు,యూత్ సభ్యులు,మహిళ సంఘాల నాయకురాలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## పవన్ నాదెండ్ల మధ్య గ్యాప్ నిజమేనా ?

ఏ పార్టీలోనైనా నంబర్ వన్ నంబర్ టూలే కీలకం. వారిద్దరి మధ్యనే ఎపుడూ సాన్నిహిత్యం ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో ఏమైనా పొరపొచ్చాలు వచ్చినా ఆ ఇద్దరి మధ్యనే వస్తాయి. ఎంతలా కలసిమెలసి ఉన్నా రాజకీయం ఇది ఇది నిరంతం సాగే నది లాంటిది. ఎన్నో కీలకమైన పరిణామాలు చోటు చేసుకుంటాయి. నూటికి నూరు శాతం అగ్ర నాయకులు ఇద్దరూ ఒకే అభిప్రాయంగా వచ్చే అవకాశాలు లేవుఅయితే వాటి మీద సర్దుకుపోతే ఏ వివాదమూ లేదు. కాదు అనుకుంటేనే గోరంతలు కొండంతలు అవుతాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో కానీ బయట కానీ జరుగుతున్న ప్రచారం కానీ పుకార్లుగా షికారు చేస్తున్న విషయాలు కానీ చూస్తే అవునా నిజమేనా అని అంతా అనుకునే విధంగా చర్చ అయితే ఉంది.జనసేనలో పవన్ నాయకుడు అయితే నాదెండ్ల మనోహర్ డిప్యూటీగా ఉన్నారు. ఈ ఇద్దరి అనుబంధం చాలా గొప్పది. అన్నదమ్ముల మాదిరిగా ఇద్దరూ ఉంటారు. పార్టీ కష్టకాలంలో చేరారు నాదెండ్ల మనోహర్. ఆయన జనసేనకు ఒక రూపం ఇవ్వడంలో తన వంతుగా పాటుపడ్డారు అని కూడా చెబుతారు.దాదాపుగా పాతికేళ్ళకు పైగా రాజకీయ అనుభవం ఉన్న వారు నాదెండ్ల మనోహర్. ఉమ్మడి ఏపీలో రెండు సార్లు గెలిచి ఉప సభాపతి, సభాపతి పదవులను సమర్ధంగా నిర్వహించిన వారు ఆయన. అటువంటి నాదెండ్ల 2014లో కాంగ్రెస్ విభజన చేశాక ఏపీలో ఏమీ కాకుండా పోతే తన భవిష్యత్తు రాజకీయాన్ని ఏ టీడీపీలోనో వైసీపీలోనో చూసుకోలేదు. ఆయన జనసేనను నమ్మారు. అలా జనసేనలో చేరి తన వంతుగా పార్టీకి సేవలు అందిస్తూ వచ్చారు. 2019లో జనసేన ఓటమి చవిచూశాక ఆ పార్టీ నుంచి చాలా మంది బయటకు వెళ్ళిపోతే నాదెండ్ల కనిపెట్టుకుని ఉన్నారని కూడా అంతా గుర్తు చేస్తారు. పవన్ ఆలోచనలు ఎత్తులు వ్యూహాల వెనక ఆయన కూడా ఉన్నారని చెబుతారు. ఈ ఇద్దరూ కలసి 2024లో జనసేనను అధికార కూటమిలోకి భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషించారు అన్నది వాస్తవం.అటువంటి నాదెండ్ల మనోహర్ కి పవన్ కి మధ్యలో ఇపుడు ఏదో గ్యాప్ ఉందని అంటున్నారు అది నిజంగా నిజమేనా అన్నది కూడా అంతా చర్చించుకుంటున్నారు. అయితే జనసేన అధికారంలోకి వచ్చాక పార్టీలో చేరికలు పెరిగాయి. మరీ ముఖ్యంగా వైసీపీ నుంచి పెద్ద ఎత్తున నాయకులు జనసేనలోకి వస్తున్నారు వారిలో బిగ్ షాట్స్ కూడా ఉంటున్నారు.అలా వస్తున్న వారిని అందరినీ తీసుకోవాలని పవన్ భావిస్తున్నారని అంటున్నారు. అయితే వచ్చిన వారిని అందరినీ తీసుకుంటే జనసేన ఇబ్బందులో పడుతుందని మళ్ళీ కొత్త సీసాలో పాత సారాగా వ్యవహారం ఉంటుందని నాదెండ్ల వీటి మీద విభేదిస్తున్నారు అని అంటున్నారు. ఉత్తరాంధ్ర నుంచి ఒక వైసీపీ బిగ్ షాట్ జనసేనలోకి చేరేందుకు దాదాపుగా రంగం సిద్ధం చేసుకున్నారని అంటున్నారు.ఆయనకు జగన్ అన్ని విధాలుగా పదవులు ఇచ్చినా ఆయన ఫ్యూచర్ పాలిటిక్స్ కోసం జనసేనను ఆశ్రయిస్తున్నారు అని అంటున్నారు. ఇక గోదావరి జిల్లాకు చెందిన మరో సీనియర్ నేత కాపు నాయకుడు జనసేనలోకి చేరేందుకు రెడీ అని అంటున్నారు. మరీ ముఖ్యంగా ఈ ఇద్దరి నాయకుల చేరిక మీద నాదెండ్ల తన అభ్యంతరాలను తెలియ చేసారు అని అంటున్నారు.అయితే పార్టీ ఎదగాలీ అన్నా వైసీపీ దెబ్బ తినాలీ అన్నా ఈ రకంగా నాయకులను చేర్చుకోవడంలో తప్పు లేదని జనసేన అధినాయకుడు భావిస్తున్నారు అని అంటున్నారు. ఇలా తామరతంపరగా నాయకులు వచ్చి చేరితే పార్టీ పునరావాస కేంద్రంగా మారుతుందని నాదెండ్ల అంటున్నారని ప్రచారం సాగుతోంది.మొత్తానికి చూస్తే ఈ విషయంలోనే ఇద్దరు అగ్ర నేతల మధ్య విభేదాలు వచ్చాయని చెబుతున్నారు. దానికి తోడు నాగబాబు ఎమ్మెల్సీ కావడం ఆయనకు మంత్రి పదవి ఇస్తారని ప్రచారం సాగడంతో కూడా జనసేనలో కొత్త రాజకీయాన్ని సృష్టిస్తోంది అని అంటున్నారు. మొత్తానికి చూస్తే పుకార్లుగా వినవస్తున్న ఈ ప్రచారంలో ఎంత వాస్తవం ఉందో తెలియదు కానీ ఈ ఇద్దరు నేతల మధ్య సరిగ్గా మాటలు కూడా లేవని అంటున్నారు. రాజకీయాల్లో ఏమి జరిగినా ఆలస్యంగా అయినా విషయం బయటకు వస్తుంది. సో జనసేనలో ఏమి జరుగుతుందో చూడాల్సిందే.

## పోలవరం ప్రాజెక్టులో రెండో రోజు కొనసాగిన మట్టి నాణ్యత పరీక్షలు

**పాల్గొన్న కేంద్ర బృందం సభ్యులు, జలవనరుల శాఖ అధికారులు**

పోలవరం, ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి) పోలవరం ప్రాజెక్టు పరిధిలో మట్టి నాణ్యత పరీక్షలు రెండో రోజు గురువారం కూడా కేంద్ర నిపుణుల బృందం చేసింది. సెంట్రల్ మెటీరియల్ అండ్ సాయిల్ రీసెర్చ్ సెంటర్ నిపుణులు బి. సిద్దార్థ్ హెడావో, విపుల్ కుమార్ గుప్తా, జలవనరుల శాఖ అధికారి నిర్మల తదితరులు రెండోరోజు దండంగి, పోలవరం జల విద్యుత్ కేంద్రం పరిసరాలతో పాటు పలు ప్రాంతాల్లో మట్టి నమూనాలు సేకరించారు. ఈ మట్టిని స్థానికంగా లేబరేటరీలో పరీక్షించడం తో పాటు, మరింత సూక్ష్మంగా తమ కేంద్ర కార్యాలయం లో పరీక్షించేందుకు సేకరించారు.

## పుస్తక నేస్తం!



అక్షరాలు నేర్చుకో
పుస్తకాలు చదువుకో
తలరాతలు మార్చుకొని
జీవితాన్ని మలచుకో!
నిన్ను నీవు చూసుకో
లోపాలను దిద్దుకో
మెరుగైన సేవలతో
గుండెల్లో నిలిచిపో
వ్యక్తిత్వం పెంచుకో
పదిమందికి పంచుకో
సద్గుణాలతో మహిని
చుక్కలాగ వెలిగిపో
విలువైనది పుస్తకము
వెలిగించును మస్తకము
మనసారగ నమ్మితే
చక్కబడును జీవితము
పుస్తకం నిజ నేస్తము
తలపెట్టదోయ్! ద్రోహము
మిత్రునిలా చేరదీసి
పంచును ప్రేమామృతము

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు

# కృష్ణ యూనివర్సిటీలో విద్యార్థులకు తప్పిన ప్రమాదం

**కుప్పకూలిన ఆడిటోరియం సీలింగ్**



**మచిలీపట్నం ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం కృష్ణ యూనివర్సిటీలో విద్యార్థిని, విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. కృష్ణ యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థులకు గురువారం నాడు అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను ఏర్పాటు చేశారు. ఆడిటోరియంలో ఈ కార్యక్రమం కోసం విద్యార్థిని ,విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు అందరూ కృష్ణ యూనివర్సిటీ అధికారులు ఇచ్చే ట్రైనింగ్ ప్రోగ్రాం ను వింటూ ఉండగా వెనకనుంచి దడేల్ అని శబ్దం రావడంతో ఏం జరిగిందోనని అందరూ కంగారు పడ్డారు. ఆడిటోరియం క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా ఆడిటోరియం పై సీలింగ్ కుప్పకూలి కింద పడింది. అక్కడే ఉన్న విద్యార్థులకు ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవటంతో యూనివర్సిటీ యాజమాన్యం, అధికారులు, లెక్చరర్లు అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సదరు విషయాన్ని మీడియాకు తెలియకుండా యూనివర్సిటీ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. కానీ ఆ నోట ఈ నోట చేరి కృష్ణ యూనివర్సిటీ క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో ఆడిటోరియం సీలింగ్ కుప్పకూలిన విషయం సోషల్ మీడియాలో వైరల్ అయింది. వెంటనే కృష్ణ యూనివర్సిటీ అధికారులు క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం ను హుటాహుటిన ఎవరికి తెలియకుండా వేరే బ్లాక్ , క్యాంపస్ కు మార్పు చేశారు.ఇటీవల కృష్ణ యూనివర్సిటీలో 2021 లోనే అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో నిర్మించడం జరిగింది. అయితే ఈ ఆడిటోరియం నిర్మాణంలో నాసిరకం మెటీరియల్ వాడటం వలనే సీలింగ్ కుప్పకూలి ప్రమాదం సంభవించిందని కొంతమంది యూనివర్సిటీ అధికారులు గుసగుసలాడుతున్నారు. ఏది ఏమైనా కృష్ణ యూనివర్సిటీ చేపటిన్న నిర్మాణాలలో కాంట్రాక్టర్లు నాసిరకం మెటీరియల్ వాడకుండా యూనివర్సిటీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, అధికారులు యూనివర్సిటీలో మున్ముందు ఎటువంటి సీలింగ్ లు కూలి పడిపోకుండా పటిష్టమైన నిర్మాణాలు చేపట్టాలని, నిర్మాణాల విషయంలో అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు కోరుతున్నారు.

# సుజనా ఫౌండేషన్ ఆద్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**కూటమి నేతలతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 42వ డివిజన్ పరిధిలోని శివాలయం సెంటర్ లో గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య ,42 వ డివిజన్ జనసేన అధ్యక్షురాలు తిరుపతి అనూష, 42 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్ ,బీజేపీ ఊర్మిళా నగర్ మండల అధ్యక్షులు పడాల కృష్ణ కూటమినేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి పశ్చిమ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ సేవలందిస్తున్నారని వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన ఎమ్మెల్యే సుజనా చౌదరి సేవలుఅభినందనీయమన్నారు. సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పశ్చిమ లోని 22 డివిజన్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కార్యాలయం సంకల్పించింది.అందులో భాగంగా గురువారం శివాలయం సెంటర్ లో చలివేంద్రాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో ఎన్డీఏ కూటమినేతలు పత్తి నాగేశ్వరరావు, కూనపురెడ్డి నాగభూషణం, బెన్నాభక్తుల సోమేశ్వరరావు,పత్సవ మల్లికార్జున, బ్రహ్మారెడ్డి, విజయశ్రీ, దొడ్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

# పారా బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పడాల రూప దేవికి ఎమ్మెల్యే సుజనా చౌదరి చేయూత

**అన్నివిధాలా అండగా ఉంటానని హామీ**







**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పారా బ్యాడ్మింటన్ లో జాతియ అంతర్జాతీయ స్థాయిలో అనేక మెడల్స్ సాధించిన క్రీడాకారిణి పడాల రూప దేవికి ఎమ్మెల్యే సుజనా చౌదరి చేయూతనందిస్తున్నారు.శ్రీకాకుళంకు చెందిన రూపదేవి దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదంలో వెన్నెముక దెబ్బతిని కాళ్లలో కదలిక కోల్పోయింది. అయినా ధైర్యం కోల్పోక విధిని ఎదిరించి పారా బ్యాడ్మింటన్ లో శిక్షణ పొంది అంతర్జాతీయ స్థాయిలో అనేక పథకాలను సాధిస్తుంది. ఇటీవల ఎమ్మెల్యే సుజనా చౌదరిని కలిసిన రూప దేవి తను సాధించిన విజయాలు అందుకున్న మెడల్స్ ను చూపించి తనను మరింతగా ప్రోత్సహించాలని కోరగా అండగా నిలబడతానని సుజనా హామీ ఇచ్చారు. సుజనా చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తను ఉన్నత విద్యను అభ్యసించాలని పారా బ్యాడ్మింటన్ లో మరిన్ని విజయాలు కైవసం చేసుకొని దేశానికి మరింత పేరు తేవాలని సుజనా ఫౌండేషన్ ద్వారా ఏడాది పాటు నెలకు రూ 25000 వేలను అందిస్తున్నారు.ఈ సందర్భంగా భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో గురువారం రూపా దేవికి ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, సుజనా ఫౌండేషన్ సిబ్బందితో కలిసి రూ 25000 వేల చెక్కును అందించారు. అడిగిన వెంటనే స్పందించి తనకు అండగా నిలిచిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కు , సుజనా ఫౌండేషన్ సిబ్బంది కు పడాల రూపదేవి కృతజ్ఞతలు తెలిపారు.

## పోషకాహారంతో రక్తహీనత నివారణ



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):** గర్భిణీ సమయంలో 1000 రోజుల పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆహారం అనే అంశంపై అవగాహన అంగన్వాడి కేంద్రంలో అవగాహన కార్యక్రమం.మైలవరం ఐసిడిఎస్ పుష్పలత ఆదేశాలతో పోషణ పక్షాల కార్యక్రమం నిర్వహిస్తున్నారు అందులో భాగంగా గురువారం ఇబ్రహీంపట్నం ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో తల్లులకు వెయ్యి రోజులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఆహారం గురించి వివరించారు. ముఖ్యంగా గర్భిణీ తీసుకోవాల్సిన ఆహారం గురించి అవగాహన కల్పించారు. సరైన పోషణ తీసుకోకపోతే రక్తహీనత గురికావాల్సి వస్తుందని వివరించారు. గర్భిణీలు సంపూర్ణ ఆరోగ్య నియమాలు పాటించాలని, అప్పుడే గర్భంలో పిండం కూడా ఎదుగుతుందని తెలిపారు. అంతేకాకుండా తక్కువ బరువు ఉన్న పిల్లలను ఆకలి పరీక్ష చేసి ఆరోగ్య పరీక్షలు నిమిత్తం ఎన్ ఆర్ సి కి పంపించాలని, తక్కువ బరువుతో పుట్టిన పిల్లలు తొందరగా అనారోగ్యానికి గురవుతారని అలాంటి వారి పూర్తి పోషకాహారం అందించాలని తెలిపారు. అలాగే పోషణ ట్రేకర్ యాప్ గురించి లబ్ధిదారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త కే పద్మావతి, హెల్పర్ రేఖ, పిల్లల తల్లులు, గర్భిణీ మహిళలు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో సమస్యలు పరిష్కరించాలి

**- ఏపీపీటీడీ కార్మిక పరిషత్ గేటు మీటింగ్**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక ఆర్టీసీ డిపోలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీపీటీడీ కార్మిక పరిషత్ ఆధ్వర్యంలో గురువారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో ప్రెసిడెంట్ బి.కె.రావు, సెక్రటరీ దాదా సాహెబ్ మాట్లాడుతూ డిపోలో మురుగునీటి సమస్యను పరిష్కరించాలని, వెహికల్ కండిషన్ మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. మారిన బస్సులకు కావలసిన టూల్స్ తెప్పించాలని, చార్ట్ క్యాన్సిలింగ్ చేయించాలని కోరారు. ఏడీసీ/ సూపర్ వైజర్ షఫిలింగ్ చేయించాలని, ఇంక్రిమెంట్లు, ఏఎఎస్ లో జాప్యాన్ని వీడాలన్నారు. కంప్యూటర్ సెల్ లో ఏడీసీ చార్టు రొటేషన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ట్రెజరర్ ఆర్.వి.రావు, పబ్లిసిటీ సెక్రటరీ ఆర్.ఎస్.రావు, పుల్లారావు, ఎన్.వి.రావు, లలితాబాయి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవా బాటలో పయణిస్తున్న నగర పోలీసులు

***శాంతి భద్రతల సంరక్షణ తో పాటుగా అభాగ్యులకి పోలీసుల చేయూత***



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నిత్యం శాంతిభద్రతల రక్షణ, పర్యవేక్షణ అంశాల్లో నిరంతరం బిజీ బిజీగా ఉండే పోలీసులు సామాజిక సేవల బాట పట్టారు. తమ ఇబ్బందులు చెప్పుకొన్న వారికి ఆర్థిక చేయూత ఇస్తున్నారు. తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా ఉన్న ఇద్దరి పిల్లలకి స్కూల్ ఫీజు నిమిత్తం ""పోలీసు ఫర్ పూర్ చిల్డ్రన్ "" గ్రూప్ తరుపు నుండి 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. చిన్నారుల విద్య, వైద్యం నిమిత్తం ఆర్థిక సహాయం అందిస్తున్న పోలీస్ సైన్యంకి ఇవే మా సెల్యూట్ అంటూ లబ్ధిదారులు పోలీసులకు కృతజ్ఞతలు చెప్పారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం



**మచిలీపట్నం ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వేసవికాలం ఎండ తీవ్రత దృష్ట్యా ప్రభుత్వాసుపత్రి ఆవరణలో గురువారం ఓపి రోగులకు, ప్రజలకు మజ్జిగ ,అరటి పండ్ల ను ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ ఆశాలత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలు ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. జిల్లా నలుమూలల ఉన్న గ్రామాల నుండి రోగులు, ప్రజలు ప్రభుత్వాసుపత్రికి వస్తూ ఉంటారు. ఈ సందర్భంగా వేసవి తాపాన్ని తగ్గించేందుకు ప్రజలకు ఉచిత మజ్జిగను పంపిణీ చేస్తున్నామన్నారు. ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటంతో ఎండ తీవ్రతకు వడ దెబ్బ తగలకుండా తరువుగా పండ్ల రసాలు, పండ్లు ,మజ్జిగ, మంచినీళ్లు సేవిస్తూ ఉండాలని ప్రజలకు సూచించారు. దాతల సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ఏర్పాటు చేసిన మజ్జిగను ఓపి రోగులు, ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. వేసవికాలం ప్రతిరోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ను కొనసాగిస్తామని, ఈ సేవలను ఆసుపత్రిలో ఉన్న రోగులు, ప్రజలు, సిబ్బంది వినియోగించుకోవాలని సూపర్డెంట్ కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపర్డెంట్ శ్రీనివాస్, ఆర్ ఎం ఓ నిరంజన్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్నిను మర్యాదపూర్వకంగా కలిసిన ఎ.ఎమ్.సి ఛైర్మన్ నర్రావాసు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా నియమితులైన గొల్లపూడి గ్రామ టిడిపి అధ్యక్షుడు నర్రావాసు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఎ.ఎమ్.సి ఛైర్మన్ నర్రావాసు టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, టిడిపి సీనియర్ నాయకులు గూడపాటి పద్మశేఖర్, నూతలపాటి నారద నేతృత్వంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను కలుసుకున్నారు. ఎ.ఎమ్.సి ఛైర్మన్ గా నియమితులైన నర్రావాసు కి ఎంపి కేశినేని శివనాథ్ అభినందనలు తెలపటంతోపాటు శాలువాతో సత్కరించారు. తమపై నమ్మకంతో విజయవాడ ఎ.ఎమ్.సి ఛైర్మన్ గా అవకాశం కల్పించినందుకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)కు నర్రా వాసు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో దగ్ధమైన కారు



**సంగం, ఏప్రిల్ 17 (వార్తాప్రభ):** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం మండలం సంగం-కలిగిరి రహదారిపై గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కలిగిరి నుండి నెల్లూరు వెళ్తున్న కారు సంగం మలుపు వద్ద అతివేగంతో కలవర్టును ఢీకొని పక్కనే ఉన్న లోయలో పడడంతో ఒక్క సారిగా కారులో మంటలు చేల రేగాయి. కారులో ఉన్న నలుగురిని గమనించిన స్థానికులు బయటికి తీశారు. అప్పటికే నలుగురిలో ఇద్దరికి మంటలు వ్యాపించి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని హుటాహుటిన 108 వాహనంలో ఆత్మకూరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. వీరు నెల్లూరుకు చెందిన క్రాంతి కుమార్, రేవంత్, జస్వంత్, అజయ్ కుమార్, గా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మాజీ సి.ఎం.అఖిలేశ్ కు పూరీలోని జగన్నాథ స్వామి పూజారి కుటుంబ సభ్యుల సత్కారం

**పూరి**,పూరీలోని ప్రసిద్ధ జగన్నాథ ఆలయంలో ప్రతిరోజూ ఉదయం ఒక యాదవ కుటుంబం స్వామి వారి విగ్రహాల (జగన్నాథ, బలభద్ర, సుభద్ర) అభిషేకానికి గర్భగుడి వద్దకు పెరుగు, వెన్న తీసుకురావడం తరతరాల ఆచారం. వాటితోనే ఆలయంలో కార్యకలాపాలు ప్రారంభమౌతాయి. పవిత్ర కాల అమావాస్యకు ముందు వచ్చే అమావాస్య రోజున ఈ యాదవ కుటుంబానికి చెందిన స్త్రీలు పొద్దున్నే కుట్టని ఏకవస్త్రంతో ముగ్గురు దేవతలకూ పాలు సమర్పిస్తారు. ఇంతటి మహదావకాశం ఉన్న ఈ పుణ్యస్త్రీలకు ఆలయ పూజారులు భక్తిశ్రద్ధలతో పాదాభివందనం చేయడం కూడా తరతరాలుగా వస్తున్న పరంపర. ఇంతటి గొప్ప అవకాశం ఉన్న పుణ్యమూర్తులైన ఈ యాదవ కుటుంబాన్ని బుధవారం జగన్నాథ ఆలయానికి వచ్చిన సమాజవాదీ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ సత్కరించారు. జగన్నాథుని సేవలో తరతరాలుగా తరిస్తున్న ఈ యాదవ కుటుంబం కూడా అఖిలేశ్ ని గౌరవ మర్యాదలతో సన్మానించింది.





## వాటర్ ట్యాంకు ద్విచక్ర వాహనం ను ఢీకొట్టడంతో వృద్ధుడు మృతి



**మచిలీపట్నం ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం గురువారం 48వ డివిజన్ ఈడేపల్లి ప్రాంతంలో లక్ష్మీ టాకీస్ సెంటర్ నుంచి హౌసింగ్ బోర్డ్ వైపు వెళ్తున్న వాటర్ ట్యాంకర్ జిల్లా కోర్ట్ సెంటర్ నుండి మాచవరం మెట్టు సెంటర్ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ను ఢీ కొట్టింది. ద్విచక్ర వాహనదారుడు పశ్చిమగోదావరి జిల్లా వాదాల గూడెం గ్రామం కు చెందిన వద్దే పెంటయ్య ( 78) గా పోలీసులు గుర్తించారు . తన చిన్న కుమారుడు వద్ద నుండి మాచవరం మెట్రోలో నివాసం ఉంటున్న పెద్ద కుమారుడు ఇంటికి వెళుతుండగా వాటర్ ట్యాంక్ ఢీ కొట్టింది. వాటర్ ట్యాంక్ ప్రమాదంలో వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. తలకు బలమైన గాయం కావడంతో వృద్ధుడ ను స్థానికులు 108 వాహనం కు సమాచారం అందించి చికిత్స నిమిత్తం బందరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గాయపడిన వృద్ధుడు మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుడు ఇద్దరు కుమారులు కలరు. తండ్రి మరణంతో కుమారులు కన్నీరు మున్నీరుగా విలపించారు. కొన్ని సంవత్సరాలు క్రితం పశ్చిమగోదావరి జిల్లా నుండి మచిలీపట్నం లో స్థిరపడ్డారు. వాటర్ ట్యాంక్ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. డ్రైవర్ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. చిలకలపూడి పోలీసులు వాటర్ ట్యాంక్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏ.ఎమ్.సి చైర్మన్ కోగంటి బాబు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన కంచికచర్ల మండలపార్టీ అధ్యక్షుడు కోగంటి వెంకట సత్యనారాయణ (కోగంటి బాబు) ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను కలుసుకున్నారు. ఏ.ఎమ్.సి చైర్మన్ గా నియమితులైన కోగంటి బాబు కి ఎంపి కేశినేని శివనాథ్ అభినందనలు తెలపటంతోపాటు శాలువాతో సత్కరించారు. తమపై నమ్మకంతో విజయవాడ ఏ.ఎమ్.సి చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)కు కోగంటి బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మండల ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏ.ఎమ్.సి చైర్మన్ పొనకళ్ల నవ్యశ్రీ

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మైలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నియమితులైన పొనకళ్ల నవ్యశ్రీ, ఆమె భర్త మైలవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు బ్రహ్మయ్య ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఏ.ఎమ్.సి చైర్మన్ పొనకళ్ల నవ్యశ్రీ, బ్రహ్మయ్య దంపతులు మైలవరం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ) నేతృత్వంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను కలుసుకున్నారు. తమపై నమ్మకంతో మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గా అవకాశం కల్పించినందుకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)కు పొనకళ్ల దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఏ.ఎమ్.సి చైర్ పర్సన్ గా ఎన్నికైనందుకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అభినందనలు తెలియజేయటంతోపాటు వారిద్దరిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి గూడెం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు చేపల మడుగు కాంతారావు, జి.కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు వై.నరసింహారావు, మైలవరం టౌన్ అధ్యక్షుడు గజరావు



శ్రీనివాసరావు, మేరుగు నాగేశ్వరరావు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గా నియమితులైన షేక్ హసన్ బాషా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను షేక్ హసన్ బాషా కలుసుకున్నారు. రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గా నియమితులైన షేక్ హసన్ బాషాకి ఎంపి కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ ఎస్.ఎమ్.ఫైజాన్, ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మీర్జా ముజఫర్ బేగ్, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ నూర్, స్వర్ణకార సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ షేక్ అమానుల్లా, ఎన్టీఆర్ జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ఎమ్.డి. అఫ్సర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎంసెట్ విద్యార్థులకు అడ్మిషన్ టెస్ట్

**భువనేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ కోచింగ్ సెంటర్ లో అడ్మిషన్ టెస్ట్ నిర్వహించిన వివిఐటి యూనివర్సిటీ నిర్వాహకులు**





**సంగం, ఏప్రిల్ 17 (వార్తాప్రభ):** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం చెక్ పోస్ట్ సెంటర్ వద్ద ఉన్న భువనేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ కోచింగ్ సెంటర్ లో వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యూనివర్సిటీ నిర్వాహకులు చల్లా కౌశిక్ యాదవ్ ఎంసెట్ షార్ట్ టర్మ్ కోచింగ్ తీసుకునే విద్యార్థులకు అడ్మిషన్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్మిషన్ టెస్ట్ లో 60 శాతం పైగా మార్కులు సాధించిన మెరిట్ విద్యార్థులకు 50 శాతం స్కాలర్షిప్ యూనివర్సిటీ అందిస్తుందని తెలిపారు. అడ్మిషన్ టెస్ట్ లో క్వాలిఫై అయిన విద్యార్థులకు రూ .1,80,000 /- కే అంతర్జాతీయ ప్రమాణాలను కలిగిన వివిఐటి యూనివర్సిటీలో విద్యనభ్యసించవచ్చునీ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి సామాన్య విద్యార్థికి మంచి ఎడ్యుకేషన్ అందించాలన్నదే యూనివర్సిటీ చైర్మన్ విద్యాసాగర్ రావు లక్ష్యమని అన్నారు. దేశంలో ఉన్న మూడు గూగుల్ ల్యాబ్ లలో ఒక గూగుల్ ల్యాబ్ వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యూనివర్సిటీలో ఉందని, అటువంటి యూనివర్సిటీని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ప్లేస్ మెంట్ లు కల్పించడం లో వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యూనివర్సిటీ రాష్ట్రం లో టాప్ లో ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో భువనేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ కాకు మధన్ కుమార్ యాదవ్, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ






**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్అండ్ టెక్నాలజీ (అటానమస్)లో మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో "యెస్ క్లబ్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమంలో బాగంగా మండుటెండలో రోడ్డుపై ప్రయాణించే వాహన దారులకు, బాటసారులకు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొదటి, రెండవ సంవత్సరంయం.బి.ఏ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సమాజానికి సహాయం చేయాలనే సంకల్పంతో ఈకార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం.ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ డాక్టర్ సి.ఎ. చిట్టా అమర్ సుధీర్ , కళాశాల ప్రిన్సిపాల్డాక్టర్ యస్. శరవణ కుమార్ , యం.బి.ఏ విభాగాధిపతి డాక్టర్ యస్.మణికంఠ , కోఆర్డినేటర్ సయ్యద్జరీనా బేగం , ఇతర బోధన సిబ్బంది కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యుత్ లో వోల్టేజీ సమస్యలకు చెక్

**జి.కొండూరు లో మూడు చోట్ల కొత్తగా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు**
**ఇక నాణ్యమైన విద్యుత్ సరఫరా**
**హర్షం వ్యక్తం చేస్తున్న విద్యుత్ వినియోగదారులు**



**జి.కొండూరు ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి):**ఒకప్పుడు నిత్యం విద్యుత్ అంతరాయాలతో కాలం వెళ్లదీసిన జి.కొండూరు గ్రామ ప్రజలు ఇప్పుడు నిరంతర విద్యుత్ సౌకర్యాన్ని పొందుతున్నారు. పైగా లోవోల్టేజీ సమస్యలు సైతం తొలగిపోవడంతో 24 గంటలూ నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతోంది.మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలోని కొన్ని ఏరియా లలో విద్యుత్ వినియోగదారులు లో వోల్టేజీ సమస్యతో బాధపడుతున్నారు.దీంతో కొత్తగా వచ్చిన మండల విద్యుత్ శాఖ ఏఈ మహమ్మద్ షఫీ ప్రత్యేక చొరవ తీసుకొని లో వోల్టేజ్ సమస్యను దశల వారీగా పరిష్కరిస్తున్నారు. జి.కొండూరు గ్రామంలో కొత్తగా మూడు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశారు. గుడి సెంటర్లో 160 కెవి, చెరువు ఏరియాలో 100 కెవి, బిఎస్ఎన్ఎల్ టవర్ సమీపంలో 100 కెవి ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశారు. గతంలో లో వోల్టేజీ సమస్యతో వినియోగదారులు చాలా ఇబ్బంది పడేవారు.లో వోల్టేజీ సమస్యకు చెక్ పెట్టేందుకు ఏఈ మహమ్మద్ షఫీ ఆధ్వర్యంలో ఆ ఏరియా లైన్ మన్ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే గుడి సెంటర్లో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయగా చెరువు ఏరియా, బిఎస్ఎన్ఎల్ టవర్ సమీపంలో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ల ను వినియోగంలోకి తీసుకువచ్చారు. దీంతో ఆ ఏరియా విద్యుత్ వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పొనకళ్ల నవ్యశ్రీ కు ఎమ్మెల్యే వసంత శుభాకాంక్షలు

**మైలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పొనకళ్ల నవ్యశ్రీ నియామకం**



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):**మైలవరం మార్కెట్ యార్డ్ చైర్మెన్ గా నియామకమైన పొనకళ్ల నవ్యశ్రీ కు స్థానిక శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం నాడు కొండపల్లిలో పార్టీ నేతలతో కలిసి నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. నవ్య శ్రీ బ్రహ్మయ్య దంపతులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నవ్యశ్రీ మాట్లాడుతూ తనకు ఈ పదవి అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు,ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ కు, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు, అక్కల గాంధీ కు, పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ సారథ్యంలో అందరం ఐకమత్యంగా పని చేసి ప్రజలకు,రైతులకు మెరుగైన సేవలు అందిద్దామని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మరియు అక్కల రాంమోహన్ రావు (గాంధీ)పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వైసిపీ యువజన విభాగ అధ్యక్షులు గా వెంకట రమణ



**అమలాపురం, ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అయినవిల్లి మండలం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షులు గా కుసుమ వెంకట రమణ ను నియమించినట్లు పి గన్నవరం నియోజకవర్గం కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన శ్రీనివాసరావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ వైసిపీ పార్టీ అభివృద్ధికి పాటు పడతానని ఆయన తెలియజేసారు. మండలం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షులు గా ఎంపిక కావడం పట్ల పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## టి జె పి యస్ కళాశాల లో సమ్మర్ కోచింగ్ క్యాంపు



**గుంటూరు, ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక టి జె పి యస్ కళాశాల లో ఈ నెల 25 వ తేది నుండి మే నెల చివరివరకు స్పోర్ట్స్ మరియు గేమ్స్ లలో ప్రత్యేక కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వరశాస్త్రి తెలియచేశారు. ఈరోజు కళాశాలలో వేసవి కోచింగ్ క్యాంప్ కు సంబందించిన గోడ ప్రతులను కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండంట్ కె వి బ్రహ్మం చేతులమీదుగా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో పి జి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి , పల్నాడు జిల్లా పెంటాథలన్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీ సైదయ్య , వివిధ క్రీడా శిక్షణకారులు పాల్గొన్నారు.కళాశాల సెక్రటరీ మాట్లాడుతూ వేసవిలో విద్యార్థులకు విద్యాసంస్థలు ఉండవు కాబట్టి ఎవరికి నచ్చిన క్రీడలో వాళ్ళు బాగా సాధన చేసేటువంటి సమయం ఈ వేసవి శిక్షణ అని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని పేర్కొన్నారు.కళాశాల వ్యాయామ అధ్యాపకులు ఆర్ శివాజీ మాట్లాడుతూ ఈ వేసవి కోచింగ్ శిక్షణ శిబిరం లో స్పోర్ట్స్ మరియు గేమ్స్ కి సంబంధించి అతేలేటిక్స్, వాలీబాల్, ఖో ఖో, క్రికెట్, కబడ్డీ,ఫూట్ బాల్, రైఫిల్ షూటింగ్ , టేబుల్ టెన్నిస్, చెస్, యోగ, అర్చరీ, వెస్ట్రన్ డాన్స్ వంటి వాటిలో శిక్షణ ఉంటుందని శిక్షణ శిబిరం పూర్తయ్యాక ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రం, టీ షర్ట్,మెడల్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.పూర్తి వివరాలకు ఆర్ శివాజీ(వ్యాయామఅధ్యాపకులు) 9849703144,డాక్టర్ జె వి సుధీర్ కుమార్ (స్పోర్ట్స్ %డ%గేమ్స్ కమిటీ సభ్యులు )9849854221 లను సంప్రదించగలరు.

## బిజెపి నేత ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బి.జె.పి.శ్రేణుల సేవా కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ 108 లో రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపు మేరకు గావ్ చలో బస్తీ చేలో కార్యక్రమం ఇవ్వడం జరిగింది ఇవ్వడం మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్ ఇన్చార్జులు వి.కేశవ రావు,రాధాకృష్ణ యాదవ్,వీరయ్య చారి సమక్షంలో స్వచ్ఛభారత్ భాగంగా గురువారం మియాపూర్ న్యూ కాలనీ వీరాంజనేయ స్వామి ఆలయాన్ని శుద్ధి చేయడం జరిగింది,గవర్నమెంట్ పాఠశాలను సందర్శించడం జరిగింది అక్కడ సమస్యలను ప్రధానోపాధ్యాయుల ద్వారా తెలుసుకోవడం జరిగింది,అంగన్వాడి సందర్శించడం జరిగింది అక్కడ సమస్యలను కూడా తెలుసుకోవడం జరిగింది,ఓంకార్ నగర్ లోని దళితవాడను సందర్శించడం జరిగినది అక్కడ వారి సమస్యలను నీరు డ్రైనేజీ కరెంటు రోడ్లు మొదలగున సమస్యలు వివరించడం జరిగింది,శక్తి కేంద్రం ఇన్చార్జి బూత్ అధ్యక్షుని ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది,దళిత నాయకుడు పారానంది నాగుల్ ఇంటిదగ్గర భోజన వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అక్కడే భోజనాలు చేయడం జరిగింది.పార్టీకి సంఘానికి సేవ చేసిన ప్రముఖులను శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కలివేముల మనోహర్,ఆకుల మహేష్,మాణిక్యరావు,గుండెగణేష్,మల్లేష్,అంజయ్య,విజేందర్‌సింగ్ ,సురేష్,ప్రభాకర్,శీను,మన్యం ,భాషాపత్తి శివ,రవికాంత్,పాపయ్,డేవిడ్, ప్రసాదు,ఏసుబాబు అప్పారావు,చోటా,రామ్,గణేష్ ,శ్రీనివాస్ రెడ్డి,గుండె శంకరయ్య, రాహుల్ తదితరులు ఉన్నారు

## మూవీ రివ్యూ : ఓదెల-2

కరోనా కాలంలో ఓటీటీలో రిలీజైన సినిమా.. ఓదెల రైల్వే స్టేషన్. ఇప్పుడా చిత్రానికి సీక్వెల్ తీసి పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేసింది సంపత్ నంది అండ్ టీం. 'ఓదెల-2' మూవీ రివ్యూ నటీనటులు: తమన్నా భాటియా-వశిష్ఠ-హెబ్బా పటేల్-మురళీ శర్మ-శ్రీకాంత్ అయ్యంగార్- శరత్ లోహితశ్వ తదితరులు సంగీతం: అజనీష్ లోక్ నాథ్ ఛాయాగ్రహణం: సౌందర్ రాజన్ నిర్మాత: డి.మధు దర్శకత్వం: అశోక్ తేజ కథ-మాటలు-స్క్రీన్ ప్లే-దర్శకత్వ పర్యవేక్షణ: సంపత్ నంది కరోనా కాలంలో ఓటీటీలో రిలీజైన సినిమా.. ఓదెల రైల్వే స్టేషన్. ఇప్పుడా చిత్రానికి సీక్వెల్ తీసి పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేసింది సంపత్ నంది అండ్ టీం. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ చిత్రానికి స్క్రిప్ట్ అందించడంతో పాటు దర్శకత్వ పర్యవేక్షణ కూడా చేశాడు సంపత్. తమన్నా-వశిష్ఠ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి. కథ: ఓదెల అనే ఊర్లో పెళ్లికూతుళ్లను అనుభవించి ప్రాణాలు తీయడం అలవాటుగా మార్చుకున్న తిరుపతి (వశిష్ఠ)ను అతడి భార్య అయిన రాధ (హెబ్బా పటేల్) చంపేస్తుంది. తిరుపతి చేసిన ఘోరాలన్నీ తెలుసుకున్న ఊరి జనాలు.. అతడి పాడె మోయడానికి కూడా ముందుకు రారు. అంతేకాక మరణానంతరం అతడి ఆత్మకు శాంతి చేకూరకుండా సమాధి శిక్ష విధిస్తారు. దీంతో ఆత్మగా మారిన తిరుపతి ఓదెల మీద పగబడతాడు. ఈ క్రమంలోనే కొత్తగా పెళ్లయిన రెండు జంటల ప్రాణాలు తీస్తాడు తిరుపతి. ఈ ఘటనలతో ఊరిలో కల్లోలం మొదలవుతుంది. ఈ ఘోరాలను ఎలా ఆపాలో తెలియక అల్లాడిపోతున్న సమయంలో చిన్న వయసులోనే ఆ ఊరి నుంచి వెళ్లిపోయి నాగ సాధువుగా మారిన భైరవి (తమన్నా) గురించి తెలుస్తుంది. ఊరి వాళ్ల కష్టాలను తెలుసుకుని ఓదెలకు వచ్చిన భైరవికి ఎదురైన అనుభవాలేంటి? ఆమె తిరుపతి ఆత్మను ఆపగలిగిందా? ఓదెలకు ప్రశాంతత చేకూరిందా? ఈ ప్రశ్నలకు తెర మీదే సమాధానం తెలుసుకోవాలి. కథనం-విశ్లేషణ: విలన్ ప్రేతాత్మగా మారి.. తన ఆత్మకు శాంతి లేకుండా చేసిన ఊరి మీద పగ తీర్చుకోవాలనుకుంటాడు. అందులో భాగంగా ముందుగా ఒక శోభనం గదిలోకి అడుగు పెడతాడు. పెళ్లికూతురు జుట్టు పట్టుకుని లాగితే చర్మం మొత్తం ఊడి వచ్చి తలంతా రక్తసిక్తమవుతుంది. విలన్ నెక్స్ట్ టార్గెట్.. మళ్లీ శోభనం జంటే. ఈసారి సెటప్ మొక్కజొన్న తోటలో. అక్కడ పెళ్లికూతురి నోట్లోకి మొక్కజొన్న కండెను కొట్టి చంపుతాడు. నోట్లో మొక్కజొన్న కండెతో కాలిన శవాన్ని ఒకటికి నాలుగుసార్లు చూపించి మరీ సన్నివేశాన్ని ముగిస్తారు. ఇంకో సీన్లో ఓ చిన్న పాప.. కత్తి తీసుకుని కథానాయిక తల నరికి చేత్తో పట్టుకుని తీసుకెళ్తుంది. ఇక పతాక సన్నివేశాల్లో తమన్నాను విలన్ హింసించే సన్నివేశాన్నయితే మాటల్లో వర్ణించడం కష్టం. విలన్ పాత్ర మీద ప్రేక్షకుల్లో కసి పెంచడానికి ఇలాంటి సీన్లు పెట్టి ఉండొచ్చేమో కానీ.. లేడీ క్యారెక్టర్ల మీద ఇంత తీవ్ర స్థాయి హింసను చూసి తట్టుకోవడం మాత్రం అందరి వల్లా కాదు. ప్రస్తుత 'పాన్ ఇండియా' ట్రెండుకు తగ్గట్లు ఓవైపు దేవుడు.. దైవదూత పాత్రలను.. దేవుడి తత్వాన్ని గొప్పగా చూపించడానికి చేసిన ప్రయత్నిస్తూ.. ఇంకోవైపు ఇలాంటి ఇబ్బందికర సన్నివేశాలు పెట్టడంలో ఆంతర్యమేంటో అర్థం కాదు. రెంటికీ పొంతన కుదరక 'ఓదెల-2' మిశ్రమానుభూతిని కలిగిస్తుంది. దైవ భక్తి వెర్సస్ దుష్ట శక్తి.. ఇది సక్సెస్ ఫుల్ సినిమా ఫార్ములాల్లో ఒకటి. తెలుగు సినిమా ఆరంభం నుంచి ఈ నేపథ్యంలో వందల సినిమాలు వచ్చి ఉంటాయి. ఈ మధ్య పాన్ ఇండియా స్థాయిలోనూ ఈ తరహా చిత్రాల ఊపు పెరిగిన నేపథ్యంలో సంపత్ నంది అండ్ టీం కూడా అదే బాట పట్టింది. ఐతే 'ఓదెల-2'ను చూస్తుంటే.. కథ పరంగా చాలా సినిమాలను అనుకరిస్తున్నట్లు కనిపిస్తుందే తప్ప.. ఏదీ ఆర్గానిగ్గా.. కొత్తగా కనిపించదు. 'అరుంధతి'కి దీనికి సంబంధం లేదని మేకర్స్ చెప్పుకున్నారు కానీ.. ముఖ్య పాత్రలన్నింటిలో ఆ సినిమాతో పోలికలు కనిపిస్తాయి. వశిష్ఠ చేసిన తిరుపతి పాత్ర పశుపతి పాత్రకు రెప్లికాలా కనిపిస్తే.. తమన్నా క్యారెక్టర్ కొంతమేర అరుంధతిని గుర్తుకు తెస్తుంది. మురళీ శర్మ చేసిన పీరు సాయిబు క్యారెక్టర్.. డిట్టో షాయాజీ షిండే పాత్రలా అనిపిస్తుంది. ఇక ప్రేతాత్మగా మారిన విలన్ ఊరి మీద పగబట్టి ఒక్కొక్కరిని చంపుకుంటూ పోవడం.. ఎన్ని సినిమాల్లో చూశామో లెక్క లేదు. చిన్న సినిమా అయినా విజువల్స్ లో.. గ్రాఫిక్స్ లో భారీతనం చూపించడానికి ప్రయత్నించారు కానీ.. కొన్ని చోట్ల అవి శ్రుతి మించి.. కృత్రిమంగా తయారై ఈ కథలో సింక్ కాలేదనిపిస్తుంది. 'ఓదెల-2'లో కొన్ని ఆకర్షణలు.. ఆసక్తికర సన్నివేశాలు లేకపోలేదు. విలన్ పాత్రను బాగా డిజైన్ చేశారు. ఆరంభ సన్నివేశాలను బాగా తీర్చిదిద్దారు. చనిపోయిన విలన్ ఆత్మకు శాంతి చేకూరకుండా శిక్ష వేయడం.. అతను ఊరి మీద పగబట్టడం.. ఈ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు క్యూరియస్ గా అనిపిస్తాయి. ఆరంభంలో కథకు బలమైన పునాది పడేలా చేస్తాయి ఈ సన్నివేశాలు. విలన్ ప్రేతాత్మగా మారి ఊరి మీద పగ తీర్చుకోవడం మొదలు పెట్టే వరకు అంతా బాగానే అనిపిస్తుంది. కానీ తర్వాత మాత్రం సన్నివేశాలు రిపీటెడ్ గా అనిపిస్తాయి. కొత్తదనం ఏమీ లేకుండా.. మరీ పచ్చిగా.. తీవ్ర హింసాత్మకంగా సాగే సన్నివేశాలతో విరామ సమయానికి 'ఓదెల-2' మిక్స్డ్ ఫీలింగే ఇస్తుంది. తమన్నా పాత్ర పాత్ర ప్రవేశంతో మళ్లీ కథనం కొంత ఊపందుకున్నట్లు కనిపించినా.. తర్వాత మళ్లీ మామూలే. నాగసాధువు అయిన హీరోయిన్.. ప్రేతాత్మ అయిన విలన్ ఒకరికొకరు సవాళ్లు విసురుకున్న సన్నివేశంలో సంభాషణలు మరీ సుదీర్ఘంగా.. పేలవంగా సాగి ఆసక్తిని చంపేస్తాయి. హీరోయిన్-విలన్ మధ్య రసవత్తర పోరును ఆశిస్తే.. ఇలా నేనది చేస్తా.. నేనిది చేస్తా అంటూ నాన్ స్టాప్ డైలాగులు చెబుతూ సవాళ్లు విసురుకోవడం ఏంటో అర్థం కాదు. ఐతే చివరి 20 నిమిషాల్లో మాత్రం 'ఓదెల-2' తిరిగి ట్రాక్ ఎక్కింది. శివుడితో ముడిపడ్డ పతాక సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. విజువల్ ఎఫెక్ట్స్ మాయాజాలం కూడా బాగానే పని చేసింది. ట్రెండుకు తగ్గ 'డివైన్' క్లైమాక్స్ తో 'ఓదెల-2' మార్కులు కొట్టేస్తుంది. కొన్ని ఎపిసోడ్ల వరకు హై ఇచ్చినా.. ఓవరాల్ గా 'ఓదెల-2' ఓ మోస్తరుగా అనిపిస్తుందంతే. నటీనటులు: 'ఓదెల-2'లో బెస్ట్ పెర్ఫార్మన్ నిస్సందేహంగా.. విలన్ పాత్ర చేసిన వశిష్ఠనే. ఊరి జనాలను వణికించే పాత్రలో ప్రేక్షకులకు భయం గొలిపేలా నటించడంలో అతను విజయవంతం అయ్యాడు. తనకు వాయిస్ పెద్ద అసెట్. దాంతోనే చాలా వరకు భయపెట్టాడు. తన అవతారం.. నటన కూడా ప్లస్ అయ్యాయి. నాగసాధువు పాత్రలో తమన్నా బాగానే చేసింది. పాత్రకు తగ్గట్లు తన లుక్ బాగుంది. కొన్ని సన్నివేశాల్లో బ్లాంక్ ఫేస్ పెట్టడం ఇబ్బందికరంగా అనిపించినా.. కొన్ని సీన్లలో తమన్నా తన ప్రతిభను చాటుకుంది. హెబ్బా పటేల్ గురించి చెప్పడానికేమీ లేదు. కీలకమైన సన్నివేశాల్లో తన నటన తేలిపోయింది. డబ్బింగ్ ఆర్టిస్టుతో చెప్పించిన డైలాగులు వింటుంటే ఏడుస్తున్నట్లు అనిపిస్తే.. ఆమె హావభావాలు నవ్వుతున్నట్లు ఉండడం చిత్రం. మురళీ శర్మ పాత్ర అనుకున్న స్థాయిలో లేదు. ఆయన నటన కూడా మొక్కుబడిగా సాగింది. శ్రీకాంత్ అయ్యంగార్ తక్కువ సన్నివేశాల్లోనే తన ప్రత్యేకతను చాటాడు. మిగతా నటీనటులంతా మామూలే. సాంకేతిక వర్గం: టెక్నికల్ గా 'ఓదెల-2' ఓకే అనిపిస్తుంది. అజనీష్ లోక్ నాథ్ పాటలన్నీ స్పీడ్ బ్రేకర్లే కానీ.. నేపథ్య సంగీతం మాత్రం సినిమాలో ఇంటెన్సిటీని పెంచడంలో ముఖ్య పాత్ర పోషించింది. విలన్ సంబంధిత సన్నివేశాల్లో ఆర్ఆర్ మోత మోగిపోయింది.

# అంగన్వాడీ టీచర్ అరాచకం

**● టిక్ టాక్ ఇంస్టాగ్రామ్ ల పేరుతో, పిల్లల తలల పైన మట్టి ● అంగన్వాడీలకు జిల్లా ప్రెసిడెంట్ ను, నన్ను ఎవరు ఏం చేయలేరంటూ సవాల్? ● అంగన్వాడి సెంటర్ కు పిల్లలను తోలాలంటే ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు ● మా పిల్లలకు, రక్షణ లేదంటూ, తల్లిదండ్రుల ఆరోపణ ● అంగన్వాడీ టీచర్ తీరుపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు**



**మరిపెడ ఏప్రిల్ 17 (వార్తా ప్రభ)**విద్యాబుద్ధులు చెప్పవలసిన అంగన్వాడీ టీచర్, చిన్నపిల్లలను, టిక్ టాక్ ఇంస్టాగ్రామ్ ల పేరుతో, మట్టి వారి తలల పైన పోయడంతో చర్చనీయాంశంగా మారింది. మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్ లో, ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ టీచర్ పైశాచిక ఆనందానికి, తమ పిల్లలు బలైపోతారని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అంగన్వాడి సెంటర్ కు పిల్లలను పంపాలంటే, ఆ పిల్లల్ని ఎప్పుడు ఏమి చేస్తుందో ఈ టీచర్ అని, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సత్ప్రవర్తన, కలిగి ఉండవలసిన అంగన్వాడి టీచర్, చిన్నపిల్లల మనసులో చెడు అలవాట్లు, దారి తీసే విధంగా, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. ఈ టీచర్ అంగన్వాడి యూనియన్ కు జిల్లా అధ్యక్షురాలు అంటూ, నన్ను ఎవరు ఏమి చేయలేరు, అనే ధీరతో ఇలాంటి కార్యక్రమాలు గత కొద్దిరోజులుగా చేపడుతూ, అంగన్వాడీల గ్రూపులలో, వీడియోలు పెడుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇలాంటి వైఖరి అవలంబిస్తున్న అంగన్వాడి టీచర్ పై, అధికారులు చర్యలు తీసుకోకుండా, అధికారులు మౌనం వహించడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కావున జిల్లా కలెక్టర్ ఈ అంశంపై విచారణ చేపట్టి, అనుచితంగా ప్రవర్తించిన అంగన్వాడీ టీచర్ ను విధుల నుంచి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.?

## ఈ నెల 21న ఉద్యమకారుల ఫోరం నిర్వహిస్తున్న ప్లీనరీని విజయవంతం చేయండి



**తొర్రూర్ ఏప్రిల్ 17 (వార్తా ప్రభ)** హైదరాబాదులోఏప్రిల్ 21న ఉద్యమకారుల ఫోరం నిర్వహిస్తున్న ప్లీనరీని, విజయవంతం చేయాలంటూ, ఉద్యమకారుల ఫోరం ప్లీనరీ పోస్టర్ ను తొర్రూర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద అవిష్కరించటం జరిగింది తొర్రూర్ మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు తాళ్ళ మల్లయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి నరసింహ రెడ్డి బౌరిశెట్టి అల్లా బాబు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత డిసెంబరు 2023ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలయిన 250 గజాల స్థలముతో పాటు ఇళ్ల నిర్మాణం కోసం 5లక్షలరుపాయలు 25 వేల రూపాయలు పింఛన్ ను అమలు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. అందుకు య్యాతు తెలంగాణ ఉద్యమకారులు రేవంత్ రెడ్డికి మద్దతు గా కాంగ్రెస్ పార్టీ ,అధికారంలోకి రావటానికి మా వంతు బాధ్యత నిర్వహించామని తెలిపారు. కాబట్టి ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కావున తెలంగాణ ఉద్యమకారులు హైదరాబాద్ లో ,నిర్వహించే ప్లీనరీకి వేలాదిగా తరలివచ్చి విజయవంతము చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ కొండ వెంకన్న డివిజన్ అధ్యక్షుడు ఆనపురం వెంకన్న సధాకర్ వేల్పుల వెంకన్న విద్యాసాగర్ తది తరులు పాల్గొన్నారు

## కొవ్వాడ గ్రామ పంచాయితీలో అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి- గ్రామ ప్రజలు విజ్ఞప్తి




**కాకినాడ రూరల్ ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం గ్రామ సర్పంచ్ కోటిపల్లి ఉమా సతీష్ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ గ్రామ సభ నిర్వహించి ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ మేరకు కొవ్వాడ గ్రామ ప్రజలు,వార్డు సభ్యులు గత ఐదు ఏళ్ళ నుండి నేటి వరకు గ్రామ పంచాయతీలో అనేక అవకతవకాలు జరిగాయని అనుమానం వ్యక్తపరుస్తూ వాటిపై ఉన్నతాధికారులతో విచారణ జరిపించాలని, జరిగిన అక్రమాలకు సంబంధించి నిజానిజాలు నిగ్గుతేల్చాలని డిమాండు చేశారు.అలాగే గ్రామంలోని పలు ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,పందుల బెడద అధికంగా ఉండడం వల్ల వాటిని నివారించాలని గ్రామ సభ తీర్మానం కోరుతూ వినతిపత్రం అందించారు.దీనిపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కొవ్వాడ గ్రామాన్ని అభివృద్ధి చేయడంతో పాటు అక్రమాలను అరికట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, జనసేన పార్టీ కాకినాడ రూరల్ మండల ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి కిషోర్,జనసేన పార్టీ సీనియర్ నాయకులు సానా శ్రీను, ర్యాలీ సతీష్, గ్రామ కమిటీ అధ్యక్షులు గుమ్మడి వీరబాబు,తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దుల్ల సత్యనారాయణ, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు,కొవ్వాడ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ పనులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్ ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసమే త్యాగం చేసిన గాంధీ కుటుంబం నేడు నరేంద్ర మోడీ చేతిలో కక్ష సాధింపులకు గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేక, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ఎప్పుడైతే బలపడుతుందో, బిజెపి పార్టీ బలహీనపడే సందర్భంలో నరేంద్ర మోడీ జవాబు చెప్పలేక కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరచాలని ఇలాంటి వేధింపులకు గురి చేస్తున్నరన్నారు. ఇది రాజకీయ కక్ష సాధింపేనని, బిజెపి పార్టీ సిబిఐ, ఈడీల మీద ఆధారపడే ప్రభుత్వాన్ని నడుపుతోందని ఆరోపించారు. మిత్రపక్షాలకు సంబంధించిన వాళ్ళు ఎంత అవినీతి చేసిన మాట్లాడకుండా, రాజకీయంగా ప్రత్యర్థులను కక్ష సాధింపు చేసే ధోరణి మంచిది కాదన్నారు. తప్పకుండా దేశం మొత్తం గాంధీ కుటుంబానికి అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామన్నారు.

## బా.రా.స. రజోత్సవ సభకు భారీగా తరలి రండి

**రవీందర్ యాదవ్ కి కె.టి.అర్ దశ నిర్ధేశకం**



**-శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17 (వార్తాప్రభ):**భారాస రజతోత్సవ సభను విజయవంతం చేయండిశేరిలింగంపల్లి నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలిరవీందర్ యాదవ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం తెలంగాణ భవన్ లో ప్రత్యేకంగా కలిసిన రవీందర్ యాదవ్ ఛలో వరంగల్ కు భారీ సంఖ్యలో జనసమీకరణ శేరిలింగంపల్లి నుంచి పెద్ద ఎత్తున గులాబీ దండు భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ పిలుపు శేరిలింగంపల్లి నుంచి భారాస నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున ప్రజలను తీసుకురావాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,బీఆర్ఎస్ సీనియర్ లీడర్,శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ కు సూచించారు.గురువారం తెలంగాణ భవన్ లో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా రవీందర్ యాదవ్ కలిశారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నుంచి పార్టీ సభను విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరిని తీసుకురావాలని సూచించారు.పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నట్లుగా రవీందర్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తెలిపారు.ఇప్పటికే పలు సమావేశాలను నిర్వహించామని,ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు.శేరిలింగంపల్లి గులాబీ దండును చూపిస్తామని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. తెలంగాణ కోసం పని చేసే పార్టీ భారాస అని,ప్రత్యేక రాష్ట్రంను సాధించి అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దేనని రవీందర్ యాదవ్ అన్నారు.వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలతో పెద్ద ఎత్తున శేరిలింగంపల్లి నుంచి ప్రజలు తరలి రావాలన్నారు.ఛలో వరంగల్ సభను విజయవంతం చేయాలని సూచించారు.పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు ముందుండాలని ప్రత్యేకంగా రవీందర్ యాదవ్ కోరారు.

## ముందస్తు ఆస్తి పన్నులు చెల్లించి "ఎర్లీ బర్డ్ " పథకాన్ని సద్వినియోగం చేసుకోండి




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17 (వార్తాప్రభ):**2025-2026 సంవత్సరానికి సంబంధించి ముందస్తు ఆస్తి పన్ను చెల్లించి ఎర్లీ బర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ పి.మోహన్ రెడ్డి కోరారు.చందానగర్ 21 సర్కిల్ కార్యాలయంలో గురువారం రెవిన్యూ విభాగం తొ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఉప కమీషనర్ పి.మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఏఎంసీలు,టాక్స్ ఇన్స్పెక్టర్లు,బిల్ కలెక్టర్లు ఏప్రిల్ నెల ముందస్తు లక్ష్యమైన 64.41 కోట్లు (ఎర్లీ బర్డ్ పథకం ద్వారా)వసూలు చేయాలని, సెలవు రోజులలో కుడా ఆస్థి పన్ను వసూలు చేయాలని అదేశించారు.గృహస్తులు ప్రస్తుత సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను 5 శాతం రాయితీతో ముందస్తుగా చెల్లించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలిపారు.దీన్ని సద్వినియోగం చేసుకొని తమ గృహ,వాణిజ్య ప్రాంతాలకు సంబంధించిన ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లించాలని కోరారు.ఈనెల 1వ తేదీ నుంచి ఎర్లీ బర్డ్ పథకం ప్రారంభమైందని,ఏప్రిల్ 30 వరకు మాత్రమే ముందస్తు పన్ను చెల్లించే అవకాశం ఉంటుందని తెలిపారు.2024- 25 ఆర్థిక సంవత్సరంలో నివాస,నివాసేతర ఆస్తులపై ఎలాంటి బకాయిలు లేకుండా పన్ను పూర్తిగా చెల్లించిన వారు ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన ఎర్లీ బర్డ్ పథకానికి అర్హులు అని ఉప కమీషనర్ తెలిపారు.శుక్రవారం,శనివారం,ఆదివారం మరియు ఏప్రిల్ నెలలోని అన్ని సెలవు రోజులలో బిల్ కలెక్టర్ అందుబాటులో ఉంటారని, సర్కిల్ ఆఫీస్ సిటిజన్ సర్వీస్ సెంటర్ కూడా అందుబాటులో ఉంటుందని,ఫోన్ పే,గూగుల్ పే,క్రెడిట్ కార్డ్,మీ సేవా సెంటర్ల లొ ఆస్థి పన్ను చెలించుకోవచ్చని.ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా చందానగర్ సర్కిల్ ప్రజలకు ఉప కమిషనర్ పి.మోహన్ రెడ్డి కోరడమైనది.ఈ సమావేశం లొ ఏఎంసి మహేందర్ రెడ్డి,టాక్స్ ఇన్స్పెక్టర్లు,బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో దగ్ధమైన కారును పరిశీలించిన మోటర్ ఇన్స్పెక్టర్ రాములు

**సంగం, ఏప్రిల్ 17 (వార్తాప్రభ)** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం మండలం సంగం - కొరిమెర్ల రహదారి పై మలుపు వద్ద రోడ్డు ప్రమాదం జరిగి దగ్ధమైన కారును గురువారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.రాములు పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. మధ్యం సేవించి వాహనాలు నడపరాదని కోరారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది యువత ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. రోడ్డు ప్రయాణాల్లో యువత తగిన జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. బైకు నడిపే వారు హెల్మెట్, కారు లో ఉన్నవారు సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు.



## AIBEA వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు..



**గుడివాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** గురువారం రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుడివాడ వాళ్ళు ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (AIBEA) వ్యవస్థాపకుడు కామ్రేడ్. హెచ్.ఎల్. పర్వానా 50వ వర్ధంతి సందర్భంగా భవిత కేంద్రం నందు పిల్లలకు (జష్ఘుశ్రీశ్రీవఅస్త్రవస ర్బవత్ం) పాడ్స్, స్వీట్స్ పంచటం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఎ.ఎ. సుబ్బారావు, P. సీతారామా రావు, వీ. రమణ మూర్తి, దేవేంద్ర రావు, పి.వి.ఎస్. ప్రసాద్, ఖ. భాస్కర రావు, ఖ. నాగరాజు, ఎ. బసవేశ్వర రావు, వీ. వెంకటరావు మొదలగువారు సిబ్బంది హెడమాస్టర్ ఎం. నీలామబరం, శ్రీమతి. షేక్ ఫాజిలా లు పాల్గొన్నారు.

## డిపో, కార్మికుల సమస్యలను పరిష్కరించండి

● ఎన్.ఎం.యు రీజనల్ కార్యదర్శి కె.వి రావు



**గుడివాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** గుడివాడ ఆర్టీసీ డిపోలోని సమస్యలు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రీజనల్ కార్యదర్శి కె.వి. రావు డిమాండ్ చేశారు. గురువారం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుడివాడ ఆర్టీసీ డిపోలో కార్మికులు నిరసన ధర్నా నిర్వహించారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కార్మికుల సమస్యలను డిపోలో ప్లేకార్డులు ద్వారా ప్రదర్శించి, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గుడివాడ డిపో అధ్యక్షుడు వాసు, సెక్రటరీ డి.ఎల్.ఎల్ మూర్తి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## సోడాల వ్యాపారికి గొడుగు అందజేసిన జేసీస్ క్లబ్




**గుడివాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** వాతావరణంలో అధిక ఉష్ణోగ్రతను తట్టుకొని వ్యాపారం చేసుకునేందుకు చిరు వ్యాపారులకు గుడివాడ జెసి క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా గొడుగు అందజేయడం ప్రశంసనీయమని జేసీ పూర్వాధ్యక్షులు తాడిపర్తి శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఏలూరు రోడ్ లో పాత నవోదయ బుక్ షాప్ ఎదురుగా వ్యాపారం నిర్వహిస్తూ ఉపాధి పొందుతున్న షోడాబండి నిర్వాహకునికి జెసి అధ్యక్షురాలు లక్కీ జైన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి ఫాస్ట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చేతుల మీదుగా గొడుగు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెసి పూర్వ అధ్యక్షులు రూప్ చంద్ జైన్, జేసీ కార్యదర్శి అన్నం స్వామి తిరుమల శెట్టి, హారిక సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌష్టికాహార పక్షో త్సవాలు...



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** చిలకల్లు ప్రాజెక్టు.ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి నాగమణి ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషా రాణి ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు ఎనిమిదవ అంగన్వాడి కేంద్రం నందు ఏడవ పౌష్టికాహార పక్షోత్సవాలు కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భవతులకు బాలింతలకు ఆరు నెలల నుంచి ఆరు సంవత్సరాల పిల్లల తల్లులకు వారి యొక్క పిల్లలకు ఆకలి పరీక్షలు నిర్వహించడం జరిగింది గర్భిణీలు బాలింతలకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది ఇందులోను ఎమ్మెస్ కే సరిత, ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే అనిగండ్ల పాడు గ్రామం అంగన్వాడీ కేంద్రం లో కూడ ఈ కార్యక్రమం నిర్వహించారు.

## ఆకులమన్నాడు లో గ్రామసభ




**పెడన,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం లోని గూడూరు మండలం ఆకులమన్నాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఎండి రఫీ అధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించడమైనది.ఈ సమావేశంలో గ్రామ సమస్యల గురించి చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగింది గ్రామస్తులు అడిగిన సమస్యలపై త్వరితగతిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడమైనది. ఈ సమావేశంలో ఎంపిటిసి సభ్యులు కొల్ల లక్ష్మణరావు గ్రామ పెద్దలు ఎజ్జు శివాజీ ఉప సర్పంచ్ బాకీ నాని వార్డు సభ్యులు గ్రామ ప్రజలు సచివాలయ సిబ్బంది మెడికల్ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది

## ఒకేషనల్ విద్యలో రిషి సరికొత్త రికార్డులు -కళాశాల ప్రిన్సిపాల్ శరత్‌బాబు

**గుడివాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఒకేషనల్ విభాగంలో స్థానిక రిషి ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులను సాధించి రికార్డులను తిరగరాసారని కళాశాల ప్రిన్సిపాల్ కె.శరత్‌బాబు అన్నారు. గురువారం స్థానిక కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో విద్యార్థులు సాధించిన ర్యాంకు వివరాలను తెలిపారు. సీనియర్ ఇంటర్ విభాగంలో ఎం.ఎల్.టి విభాగంలో కొడాలి ఆంజనేయప్రసాద్ 961/1000 మార్కులతో స్టేట్ 3వ ర్యాంకు, వై.వి.వి హేమలత 948/1000 మార్కులతో స్టేట్ 6వ ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు. జూనియర్ ఇంటర్ ఎం.ఎల్.టి విభాగంలో వంజరపు హారిక 488/500 మార్కులతో స్టేట్ 4వ ర్యాంకు, వేముల చంద్రిక 480/500 మార్కులతో స్టేట్ 5వ ర్యాంకు, తంగెళంళమూడి కళ్యాణి 474/500 మార్కులతో స్టేట్ 6వ ర్యాంకు, వీరంకి కౌషిక్ అజయ్‌కుమార్ 472/500 మార్కులతో స్టేట్ 7వ ర్యాంకు, ఎం.పి.హెచ్.డబ్ల్యు(మహిళల) విభాగంలో లేళ్ళ షైనీ 473/500 మార్కులతో స్టేట్ 4వ ర్యాంకు, పంతగాని పెర్సిస్ 472/500 మార్కులతో స్టేట్ 5వ ర్యాంకు, గూడపాటి సురేఖ 471/500 మార్కులతో స్టేట్ 6వ ర్యాంకులు సాధించిన గుడివాడ చరిత్రలో ఒకే ఏడాది ఇన్ని స్టేట్ ర్యాంకులను సాధించారని పేర్కొన్నారు. ఈ నెల 14వ తేదీన మచిలీపట్నంలో



రాష్ట్రమంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ, జిల్లా ఎస్.పి ఆర్.గంగాధరరావుల చేతుల మీదగా తమ కళాశాల విద్యార్థులు లేళ్ళ షైనీ, వేముల చంద్రికలు అవార్డులను అందుకున్నారని ప్రిన్సిపాల్ శరత్‌బాబు తెలిపారు. కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా గ్రామీణ విద్యార్థులతో రాష్ట్రస్థాయి ఫలితాలను సాధించడంలో విద్యార్థులు, అధ్యాపకులు కృషి ఎనలేనిదన్నారు. అధ్యాపకులు ఎం.లక్ష్మీ, కె.అనూష, ఎం.అశోక్‌కుమార్, శ్రీను, తల్లిదండ్రులు స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి - ఏడీపిఓ ఆంజనేయులు





**గుడివాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** అగ్ని ప్రమాదాలు నియంత్రించడంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలనీ సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి, అగ్నిమాపక కేంద్రం జె. ఆంజనేయులు పేర్కొన్నారు. అగ్నిమాపక కేంద్రములో అగ్ని మాపక వారోత్సవాలు నాల్గవ రోజు సందర్భముగా గుడివాడ పట్టణం నందు గల విశ్వ భారతి స్కూల్ విద్యార్థులు అగ్ని మాపక కేంద్రానికి వచ్చి అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన కొరకు ఏర్పాటు చేసిన అగ్ని మాపక పరికరముల ప్రదర్శనను తిలకించి తద్వారా అగ్ని మాపక శాఖ మరియు ప్రమాదాల పై అవగాహన చేసుకోవడం జరిగింది. అలాగే పెదపారపూడి మండలము, వెంట్రప్రగడ గ్రామం నందు గల జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ లో అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు అగ్నిప్రమాదం జరిగినప్పుడు. ఎటువంటి నివారణ చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై, ఎల్‌పిజీ గ్యాస్ వలన, ఎలక్ట్రికల్ పరికరముల వలన జరిగే అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించడము జరిగినది. స్కూల్ నందు అగ్నిప్రమాదం సంభవించినపుడు విద్యార్థిని విద్యార్థులు ఏవిధమైన భయము లేకుండా క్రమపద్ధతిలో అసెంబ్లీ పాయింట్ నకు రావాలి మరియు విధ్యార్థులు పొగ, మంటలలో చిక్కుకొన్నట్లైతే వారిని సురక్షితముగా రెస్కు పద్దతిలో ఏవిధముగా బయటకుతీసుకొని రావాలి తరువాత వారికి కృత్రిమ శ్వాస కల్పించాలి అనే విషయాలను విశీదికరించారు.

## అసత్య ఆరోపణలు వద్దు.. పోలీసు సూచనలతో గోశాలకు రండి

● కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు




**గుడివాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** తిరుమల తిరుపతి గో సంరక్షణ విషయంలో భూమా కరుణాకర్ రెడ్డి వైసిపి నాయకులు చేస్తున్న విష ప్రచారాన్ని కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు తీవ్రంగా ఖండించారు. గురువారం గుడివాడ లో నాగరాజు మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేతలు భూమన కరుణాకర్ రెడ్డి, ఎంపీ, ఆర్.కె.రోజా.. వీళ్ళందరూ కూడా ఒక కట్టు కథని ప్లే చేస్తున్నారన్నారు. గోశాల సంబంధించి ఒక ప్రక్క అధికారులు మరోపక్క ప్రభుత్వం పాలకవర్గ నాయకులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. కానీ వైసిపి పార్టీ కావాలని రాజకీయం చేస్తున్నదని విమర్శించారు. శవరాజకీయాలు చేయటం అలవాటైపోయిందని అరోపించారు. ఆఖరికి వయసు రీత్యా, అనారోగ్య రీత్యా చనిపోయిన గోవుల మీద రాజకీయం చేసి మనుషుల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ పార్టీ అసత్య ప్రచారాన్ని ఖండించిన నాగరాజులు.. ప్రభుత్వం అక్కడ ఏం జరుగుతుందని పరిశీలించవచ్చని అవకాశం ఇచ్చిన ఈ వైసీపీ నాయకులు బాధ్యతను మరిచారన్నారు చేసిన ఆరోపణలో వాస్తవం అంటే వచ్చేవారని ఎద్దేవా చేశారు. వేల మందితో మంది మార్బలంతో గోశాలకు వెళ్తానంటే ప్రభుత్వం అనుమతి ఎలా ఇస్తుందన్నారు ? ఈ సమయంలో గోవులు బెదిరిపోయి అవకాశం ఉందని పేర్కొన్నారు. మహిళ అయిఉండే మహిళను కించపరచడం శోచనీయమని, అధికారం పోయిన ప్రవర్తన మారలేదని విమర్శించారు. అవే శవ రాజకీయాలు అవే బూతులు సమాజానికి హానికరం చేసే విధంగా మాట్లాడటం తగదన్నారు ప్రజలందరూ గమనిస్తున్నారు ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ఏమాత్రం అంగీకరించారనీ స్పష్టం చేశారు. సంఖ్యా బలం చేత అబద్దాన్ని నిజం చేయలేరు నిజాన్ని అబద్ధం చేయలేరు అన్నారు నిజనిర్ధారణ జరగాలంటే కొంత సమయం పడుతుందన్నారు ఇది వైసిపి గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు.

## 200 మందికి భోజనం ప్యాకెట్ల పంపిణీ



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** బెజవాడ రాజకీయాల్లో తనకంటూ ఒక చరిత్రను సృష్టించుకున్న మహోన్నత వ్యక్తి దేవినేని రాజశేఖర్ ( నెహ్రూ) అని ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్సిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఏలూరు శివాజీ పేర్కొన్నారు. దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) 8వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు లోని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఏలూరి శివాజీ ఆధ్వర్యంలో మండల వైఎస్ఆర్సిపి నాయకులు దేవినేని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆలయం వద్ద సుమారు 200 మంది యాత్రికులకు స్థానిక యాచకులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు,అనంతరం తెలంగాణ రాష్ట్రంలోని కోదాడ మండలం పాలెం గ్రామం లోని సెనగల రాధాకృష్ణ స్వచ్ఛంద సేవా సంస్థ నందు ఉన్న మానసిక వికలాంగులకు భోజన ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ ప్రజా సేవే పరమావధిగా భావించి చివరి క్షణం వరకూ ప్రజల కోసమే పరితపించిన దేవినేని రాజశేఖర్ లేని లోటు పూడ్చలేనిది ఆయన మాకు భౌతికంగా దూరమైనా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని అన్నారు,ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల జడ్పిటిసి సభ్యులు ఊట్ల.నాగమణి, వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు, వైఎస్ఆర్సిపి నాయకులు కాకాని, హరి,చేని. కుమారి, ఎంపిటిసి చాట్ల. సుశీల,బత్తుల రామారావు, దేరగుల శ్రీనివాసరావు, పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వక్ఫ్ చట్టం రద్దు చేయాలని భారీ ర్యాలీ



**అనుముసముద్రంపేట,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** ఏ ఎస్ పేట మండల కేంద్రంలో గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 నూతన వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలంటూ ముస్లిం పెద్దలు నిరసన ర్యాలీ చేపట్టారు. ముందుగా ఈ ర్యాలీను స్థానిక దర్గా సెంటర్ నుండి నల్ల బ్యాడ్జీలతో వక్ఫ్ చట్టంపై తమ నిరసన తెలుపుతూ బయలుదేరి నగరఖానా సెంటర్ బస్టాండ్ సెంటర్ మీదుగా తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం తహసిల్దార్ శ్రీ రామకృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మొండిగా ప్రవేశపెట్టిన 2025 నూతన వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు.ముస్లిమ్స్ వక్ఫ్ బోర్డులో హిందువులను తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లిం నాయకులు ముస్లిం సోదరులు ముస్లిం యువకులు స్థానికులు ఆవాస్ కమిటీ నాయకులు సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎలాంటి ఘటనలు జరగకుండా ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్ సిఐ గంగాధర్ రావు,స్థానిక ఎస్ఐ సైదులు ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పరిధిలోని సంగం ఆత్మకూరు మర్రిపాడు సోమశిల ఎస్సైలు పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు.

## వరల్డ్ పవర్ ఛాంపియన్షిప్ పోటీలలో కనిమెర్ల ఎంపిపి స్కూల్ చిన్నారుల ప్రతిభ

● రాష్ట్ర స్థాయిలో విజయ భేరి మోగించి జాతీయస్థాయి కి ఎంపికైన విద్యార్థులు




**మైలవరం,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం కనిమెర్ల తండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారులు గత నెలలో విజయవాడ లో జరిగిన రాష్ట్ర స్థాయి వరల్డ్ పవర్ ఛాంపియన్షిప్ పోటీలలో విజయభేరీ మోగించి జాతీయస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి-2 ఎల్. బాలు నాయక్ గురువారం తెలిపారు. పాఠశాలకు చెందిన బాణావతు రేవంత్ కుమార్ (4వ తరగతి) బాణావతు సింధు (2వ తరగతి) వరల్డ్ పవర్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని స్టేట్ ఫస్ట్ సాధించినట్లు వెల్లడించారు.ఈ నెల 23వ తేదీన ముంబైలో జరిగే జాతీయ స్థాయి వరల్డ్ పవర్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారని తెలియ జేశారు. పోటీలో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంఈఓ బాలు నాయక్,పాఠశాల ఉపాధ్యాయిని విజయలక్ష్మి ని సమగ్ర శిక్షా ఏ ఎం ఒ అశోక్, అసిస్టెంట్ ఏ ఎం ఒ శిరీష లు అభినందించారు. జాతీయస్థాయిలో జరిగే పోటీల్లో కూడా విద్యార్థులు విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.

## 19న గుడివాలో రన్ ఫర్ జీసెస్



**గుడివాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** ఈస్టర్ పర్వదినం సందర్భంగా 19 తేది శనివారం ఉదయం 5.30 రన్ ఫర్ జీసెస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ పాస్టర్ జి.శ్యాంబాబు తెలిపారు. ఈ సమావేశంలో బిషప్. అప్పికట్ల జాషువా మాట్లాడుతూ ఈస్టర్ పర్వదిన సందర్భంగా క్రీస్తు పునరుత్థాన సువార్త ప్రకటించి ప్రపంచ శాంతి కొరకు, దేశ,రాష్ట్ర, పట్టణ క్షేమం కొరకు ప్రార్ధనలు జరిగిస్తూ యేసు కొరకు పరుగు నిర్వహిస్తున్నామన్నారు. పాస్టర్ కరుణ సాగర్, బ్రదర్ జి.ఎ.శేఖర్ డాక్టర్ నేలపాటి సామ్యేలు రూట్ మ్యాప్ తెలుపుతూ శనివారం ఉదయం ఏలూరు రోడ్ లో ఉన్న ఆర్.సి,యం చర్చి వద్ద 6 గంటలకు ప్రారంభమై 6.30 నెహ్రూ చౌక్ వరకు, 6.30 నుండి 7 గంటల నుండి 7.30 వరకు మార్కెట్ సెంటర్,7.30 నుండి 8 గంటలకు బస్టాండు సెంటర్ ప్రక్కరోడ్ నుండి ఫుల్ గాస్పెల్ చర్చిలో ముగింపు సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ సునీల్ కుమార్, జి.యేహేజ్కేలు, కరుణకుమార్, ఏలీషా, సత్యం, నోవహు, ప్రభు కోటేశ్వరరావు, సత్యకుమార్ సువార్త రాజు, విలియమ్, విలియం జోషి, ఆల్ డినామినేషన్ సేవకులు పాల్గొన్నారు.

## గుడివాడలో కొనసాగుతున్న పోషకాహార పక్షోత్సవాలు



**గుడివాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** నాగవరప్పాడు -2 మరియు 3 అంగన్‌వాడి కేంద్రముల పరిధిలో పోషకాహార పక్షోత్సవాలకు ముఖ్య అతిధిగా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి (సిడిపిఓ) ఏ. విజయ ఫోరెన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం (సిఎంఏఎం) గురించి అవగాహన కల్గించారు. ప్రతి పిల్లవాడు బరువు తూచికొని ఆ పిల్లవాడు సిఎంఏఎం లో ఉన్నదా లేదా అని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రీ స్కూల్ యాక్టివిటిస్ గురించి చర్చించారు. ముఖ్యంగా వయస్సు తగ్గ బరువు ప్రతి బిడ్డ వుండాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కే. నాగజ్యోతి, హెడ్ మాస్టర్ జి. సుధారాణి, స్కూల్ టీచర్ ఎం. రమణా, టిడిపి వార్డు ఇంచార్జ్ డి. శ్యామ్ ప్రసాద్, దుర్గారావు, ఆశా వర్కర్స్, అంగన్‌వాడీ టీచర్సు ఎస్ సక్కుభాయ్, ఎస్. మాలతి మరియు ఏరియాలో ఉన్న లబ్ధిదారులు అందరూ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా గుడివాడలో నిరసన ర్యాలీ




**గుడివాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా గుడివాడ పట్టణంలో గురువారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ముబారక్ సెంటర్ నుండి ప్రారంభమై, ఆర్డీవో కార్యాలయం వరకు శాంతియుతంగా కొనసాగింది. ర్యాలీలో వివిధ సంఘాలు, మహిళా సంఘాలు, మరియు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వక్ఫ్ బోర్డు బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బిల్లు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉందని వారు పేర్కొన్నారు. నిరసనకారులు తమ చేతుల్లో ప్లకార్డులు పట్టుకొని, నినాదాలు చేస్తూ, ప్రజల మద్దతును కోరారు. చివరగా, ఆర్డీఓ కార్యాలయం వద్ద ఒక వినతిపత్రాన్ని అధికారుల కు అందజేశారు. ఈ ర్యాలీ పూర్తిగా శాంతియుతంగా మరియు క్రమశిక్షణతో జరిగింది. స్థానిక పోలీసులు ర్యాలీకి భద్రతను కల్పించారు.

## అంతర్గత రహదారుల అభివృద్ధికి కృషి : యార్లగడ్డ



**గన్నవరం,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** గ్రామాల్లో అధ్వాన్నంగా మారిన అంతర్గత రహదారుల అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు గన్నవరం మండలం మాదలవారి గూడెంలో రూ.43 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ముస్తాబాద్ లో రూ.71 లక్షల నిర్మించిన రెండు సిసి రోడ్లను పురుషోత్తపట్నం గ్రామంలో రూ. 30 లక్షల ఖర్చుతో నూతనంగా నిర్మించిన ఒక సీసీ రోడ్డును గురువారం సాయంత్రం ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్లపాటు రహదారుల అభివృద్ధిని పట్టించుకోకపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత అధ్వాన్న రహదారులను పునర్నించే కార్యక్రమం వేగవంతంగా సాగుతుందన్నారు. గన్నవరం నియోజకవర్గంలో ఇప్పటికే పలు గ్రామాలకు ప్రధాన రహదారులను అంతర్గత రహదారులను పునర్ నిర్మించినట్లు చెప్పారు. ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు గ్రామాల్లోని అంతర్గత రహదారులన్నీ సిసి రోడ్లుగా మార్పు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. 2014 నుంచి 2019 వరకు టిడిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఎక్కువ శాతం రోడ్లను సిసి రోడ్లుగా మార్పు చేసిన సంగతి ని ఈ సందర్భంగా యార్లగడ్డ గుర్తు చేశారు. గోతులమయంగా మారిన గన్నవరం నూజివీడు రోడ్డును ఇప్పటికే పునర్నిమించినట్లు ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు యార్లగడ్డ తెలిపారు. సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, నాయకులు పాలడుగు మల్లికార్జునరావు, మేడేపల్లి రమ, ఆయా గ్రామటిడిపి అధ్యక్షులు, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థినికి ఆర్థిక సాయం

● విద్యార్థిని హరిణి కి రూ.10 వేలు సాయం అందించిన కోయ సుధ




**మైలవరం,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో మైలవరం బాలికల హైస్కూల్ ప్లస్ బైపీసీలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని భూక్యా హరిణి కి స్థానిక మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ ఆర్థిక చేయూతనందించారు.దాతల సహకారంతో విద్యార్థిని భూక్యా హరిణి కి మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో కోయ సుధ గురువారం రూ.10 వేలు అందజేశారు. మైలవరం మండలం వెదురుబీడెం గ్రామానికి చెందిన భూక్యా గోపి, దేవి ల కుమార్తె హరిణి ఇంటర్ లో 1000 మార్కులకు గాను 978 మార్కులు సాధించి హైస్కూల్ ప్లస్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది.డాక్టర్ కావాలన్నదే ఆ విద్యార్థి ఆశయం.దీనిలో భాగంగా ఆ విద్యార్థిని నీట్ కోచింగ్ కోసం మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.దాతల సహకారం తో ఆమె 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా ఆమె హరిణి వారి తల్లిదండ్రులను సత్కరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ పేదరికం వల్ల టాలెంట్ ఉన్న ఎంతో మంది విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని అన్నారు.అయితే కొంతమంది ప్రభుత్వ పాఠశా లల్లో చదువుతున్న పేద విద్యార్థు లు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులకు దీటుగా ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని అన్నారు.హైస్కూల్ ప్లస్‌లో బైపీసీలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన హరిణి అందుకు నిదర్శనమన్నారు.విద్యార్థిని హరిణి కి ఆర్థిక సాయం అందించడానికి సహకరించిన దాతలకు కోయ సుధ కృతజ తలు తెలియజేశారు. విద్యార్థిని హరిణి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా సన్మానం పొందుతానని కలలో కూడా ఊహించ లేదన్నారు. గైనకాలజిస్ట్ కావాలనేది తన లక్ష్యమని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గర్ల్స్ హైస్కూల్ విద్యాకమిటీ ఛైర్మన్ మైక్ బాబురావు, ట్రస్ట్ సభ్యులు హైమ,దీప్తి, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా పోషణ్ పక్వాడ కార్యక్రమం... సిడిపిఓ సముద్ర వేణి



**కృత్తివెన్ను,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలంలోని మండల పరిషత్ కార్యాలయము నందు పౌష్టికాహార పక్షోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా బంటుమిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సముద్ర వేణి మాట్లాడుతూగర్భదశ నుంచి బిడ్డకు రెండు సంవత్సరాలు వరకు ఉండే కాలవ్యవధి వెయ్యి రోజులు ఉంటుందని ,ఈ వెయ్యి రోజులు గర్భవతిగా ఉన్నప్పుడు తీసుకోవా ల్సిన ఆహారం గురించి, బాలింతగా ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలే ఇవ్వాలని, తరువాత ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ పోషకాహారంతో పాటు తల్లిపాలు రెండు సంవత్సరాలు కొనసాగించాలని ,ఇది బిడ్డకు మంచిదని తెలియజేశారు.ఎంపీపీ గరుడ ప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గ్రామాల్లో చాలా మంచి జరుగుతుందని ,సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను నమ్మవద్దని బాల్యవివాహాలు చేయవద్దని మేనరికపు వివాహాలు చేయకూడదని తెలియజేశారు .జడ్పిటిసి రత్నకుమారి మాట్లాడుతూ చిరుధాన్యాలు ఎక్కువ ఉపయోగించాలని, కూల్ డ్రింక్స్ జంక్ ఫుడ్ తినకూడదని, దీనివల్ల ఊబకాయం ఎక్కువగా వస్తుందని తెలియజేశారు.మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తులసి రావు మాట్లాడుతూ కాన్పు అయిన వెంటనే వచ్చే పాలను ముర్రుపాలు అంటారని, ఆ ముర్రు పాలు పిల్లలకి ఇవ్వడం వల్ల పిల్లలు ఎంతో ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, తల్లులందరూ పిల్లలకు ముర్రుపాలతో పాటు ఆరు నెలల పాటు తల్లి తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తెలియజేశారు.కృత్తివెన్ను పి హెచ్ సీ డాక్టర్.సాయి సందీప్ మాట్లాడుతూ ఆకుకూరలు ఎక్కువ తినాలని ఆకుకూరలు తినడం వల్ల రక్తహీనత రాదని తెలియజేశారు.చినపాండ్రకా పి హెచ్ సీ డాక్టర్ .సూర్య మాట్లాడుతూ అంగన్వాడీల ద్వారా ఇచ్చే అనుబంధ పోషకాహారం లబ్ధిదారులు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఏపీఎం శ్రీనివాస్ మన ఆరోగ్యం మనం తీసుకునే ఆహారం లోనే ఉందని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను వైస్ ఎంపీపీ రేవు సత్యనారాయణ మండలంలోని ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు హెల్త్ స్టాఫ్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమం అనంతరం ఫుడ్ స్టాల్ ని సందర్శించి అంగన్వాడీ కార్యకర్తలు చాలా బలమైనటువంటి పౌష్టికాహారాన్ని రుచికరంగా తయారు చేశారని అభినందించారు .

# తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ వారి సేవలు చిరస్మరణీయం

● ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




**నందిగామ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** గురువారం స్థానిక గవర్నమెంట్ డివిఆర్ ఏరియా హాస్పిటల్ నందు తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ వారు 5 మార్చి 2025 నుండి 17 ఏప్రిల్ 2025 వరకు 40 రోజులపాటు రోగులకు మరియు స్థానిక ప్రజానీకం కొరకు ఏర్పాటు చేసిన అల్పాహార విందు శిబిరాన్ని సందర్శించి రోగులకు మరియు స్థానిక ప్రజానీకానికి అల్పాహార విందు వితరణ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని పెద్దవాళ్లు ఏనాడో చెప్పారు.దైవం మానవ రూపం అంటే ఇదేనేమో. అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది. తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ వారు ఇటువంటి మానవతా సేవా కార్యక్రమాలు నందిగామలో ఎన్నో చేపట్టారు.40 రోజుల నుంచి స్థానిక గవర్నమెంట్ డివిఆర్ ఏరియా హాస్పిటల్ నందు రోగులకు మరియు స్థానిక ప్రజానీకానికి అల్పాహార వితరణ చేసిన వీరికి సౌమ్య మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేసారు.పేద బడుగు బలహీన వర్గాలకు వారికి ట్రస్ట్ ద్వారా చేతనైన మేరకు నాణ్యమైన ఉచిత సేవలు అందిస్తూ వస్తున్నారని, వీరిని స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో అందరూ ముందుకు వెళితే సామాన్య బడుగు బలహీన వర్గ పేద ప్రజలకు ఆదరణ పెరుగుతుందని తెలియజేస్తూ ఆ భగవంతుడి ఆశీస్సులతో మునుముందు రోజులలో తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ వారు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని చేపడతారని ఆశిస్తూ తంగిరాల సౌమ్య వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది,రోగులు మరియు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో కష్టపడిన వారికి పదవులు

● మైలవరం మార్కెట్ యార్డ్ ఛైర్ పర్సన్ గా నూతనంగా నియమితులైన ● పొనకళ్ళ నవ్యశ్రీబ్రహ్మయ్యకు శుభాకాంక్షలు ● ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను



**విజయవాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** జనసేన పార్టీలో కష్టపడిన వారికి పదవులు లభిస్తాయనీ ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. విజయవాడ జనసేన పార్టీ జిల్లా క్యాంపు కార్యాలయంలో మైలవరం మార్కెట్ యార్డ్ ఛైర్ పర్సన్ గా నియమితులు అయ్యిన సందర్భంగా శ్రీమతి పొనకళ్ళ నవ్యశ్రీ, జనసేన మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్యను మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సామినేని ఉదయభాను మాట్లాడుతూ మైలవరం మండల పరిధిలోని రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండాలని సూచించారు. మండలంలో జనసేన నాయకులందరూ సమన్వయంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. జనసేన మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య పార్టీ ఆవిర్భావం నుండి పని చేస్తూ మండలంలో పార్టీ బలోపేతానికి నిబద్ధతతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం జనసేన పార్టీ ఇన్చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ, మైలవరం జనసేన పార్టీ సీనియర్ నాయకులు యారబోల్ల నాగేశ్వరరావు, రెడ్డిగూడెం మండలం అధ్యక్షుడు కాంతారావు, జి కొండూరు మండల అధ్యక్షులు వై ఎల్ నరసింహారావు రావు, కొండపల్లి మున్సిపల్ పార్టీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, మైలవరం పట్టణ అధ్యక్షులు శ్రీనివాసరావు, జగ్గయ్యపేట జనసేన నాయకులు షోకత్ అలీ, విజయవాడ జనసేన పార్టీ నాయకులు డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ, పార్టీ నేతలు రాగాల నాని, మెరుగు నాగేశ్వర రావు, పడి శాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఫలాలు ఏది పొందాలన్నా రేషన్ కార్డుకు ఈ కేవైసీ తప్పనిసరి

● రేషన్ కార్డు ఈ కేవైసీ ప్రక్రియకు ఈ నెల 30వ తేదీ ఆఖరి రోజు

● ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** స్థానిక కాకాని నగర్లో గల ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం నుండి గురువారం వెలువడిన ఓ ప్రకటనలో రేషన్ కార్డుకు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు. ఒకవేళ మీ కుటుంబ సభ్యులు ఇక్కడ అందుబాటులో లేకపోయినా సచివాలయ అధికారులులతో మాట్లాడి మొబైల్ లో ఓ టి పి చెప్పి ఈ కే వై సీ రిజిస్టర్ చేయించుకునే విధంగా ప్రయత్నం చేయాలని తెలియజేశారు.ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాగా పరిపాలన కొనసాగుతోందన్నారు. ప్రభుత్వ ఫలాలు పొందాలంటే రేషన్ కార్డుకు ఈ కేవైసీ తప్పనిసరిగా ఉండాలని ఈ ప్రక్రియ పూర్తి చేయని వారు ఎవరైనా ఉంటే తక్షణమే రేషన్ కార్డుకు ఈ కేవైసీ చేయించుకోవాలని తంగిరాల సౌమ్య తెలియజేశారు.

# పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే కళాశాల స్థాపన ముఖ్యోద్దేశ్యం-డా.హనిమిరెడ్డి

● వివిధ రంగాల్లో కళాశాల అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది-డా. ఇల్ల రవి

● ఘనంగా మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల 17వ వార్షికోత్సవం






**మైలవరం,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే కళాశాల స్థాపన ముఖ్యోద్దేశ్యమని దాత డా.లకిరెడ్డి హనిమిరెడ్డి అన్నారు. స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల 17వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల డాక్టర్ హనిమి రెడ్డి మాట్లాడు తూ చదువు అనే మూడు అక్షరాలు నమ్ముకుని వివిధ రంగాల్లో స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు.తాను ఎంతో కష్టపడి ఈ కళాశాల భవనాన్ని నిర్మించానన్నారు.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇల్ల రవి మాట్లాడుతూ కళాశాల వివిధ రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని తెలిపారు. విశేష అనుభవం ఉన్న అధ్యాపక బృందం కళాశాలకు అదనపు బలం అన్నారు. తమ కళాశాల అధ్యాపకులు విలువైన పరిశోధనా పత్రాలను ఇంటర్నేషనల్ జర్నల్స్ లో ప్రచురించారని పేర్కొన్నారు.కళాశాల సిపిడిసి మెంబర్ జి.శ్రీనివాస మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అధ్యాపకులు కళాశాలకు వెన్నెముక అన్నారు.మరో సి పి డి సి మెంబర్ జి. సాంబశివారెడ్డి కళాశాలలో వివిధ సబ్జెక్టుల్లో వంద కి వంద శాతం ఉత్తీర్ణత సాధించిన అధ్యాపకులందరికి మెమెంటోళ్ళతో సత్కరించారు.విద్యార్థులు వంద కి వంద మార్కులు సాధించినవారు, వివిధ గ్రూపుల్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి బంగారు రంగు కలిగిన పథకంతో పాటు ప్రశంస పత్రాలను అందజేశారు.బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ జి. శ్యామ్, బెస్ట్ కాలేజ్ ఆర్టిస్ట్ ఆర్. ఆంజనేయులుకు ప్రత్యేక మెమెంటోలు, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచిన 25 మంది విద్యార్థులకు బంగారు రంగు పతకం, ప్రశంసాపత్రాలను బహుకరించారు.కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ మెండా దేవనంద్ కుమార్ పర్యవేక్షణలో కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో అలరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్టగుంటను పరామర్శించిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ గురువారం వీహెచ్పీ జాతీయ ట్రస్టీ పుట్టగుంట సతీష్ కుమార్ ను పరామర్శించారు. పుట్టగుంట మామగారైన ఓలేటి వెంకట సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ నేపథ్యంలో తనకు సోదర సమానుడు,"అత్యంత సన్నిహితుడైన పుట్టగుంటను, గద్దె పరామర్శించారు. ఓలేటి వెంకట సత్యనారాయణ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. రైతుగా ఎం ఎన్ పాలెంలో ఓలేటి మంచి గుర్తింపు పొందారని గద్దె ఈ సందర్భంగా కొనియాడారు. తెలుగు యువత స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దె రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఐదుగుల్లపల్లిలో పోషన్ పక్వాడ కార్యక్రమం



**పెడన,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం ఐదుగుల్లపల్లి గ్రామంలో గురు వారం నాడు ఐసిడిఎస్ ఆధ్వ ర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ప్రాజెక్టు డైరెక్టర్ రాణి ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆమె బాలింతలు గర్భిణీలను ఉద్దేశించి మాట్లాడుతూ పోషకాహారాన్ని తీసుకునే విషయంలో పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రేవతి అంగన్వాడీ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. అలాగే సుల్తానగరం పంచాయతీ నందిగామ పంచాయతీ లో కూడా పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయకుమారి నందిగామ సర్పంచ్ బొడ్డు చినబాబు తదితరులు పాల్గొన్నారు

# డిఎంహెచ్వో ను మర్యాదపూర్వకంగా ఐఎన్టియుసి కార్యవర్గం



**కాకినాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** ఐ ఎన్ టి సి కాకినాడ సిటీ కార్యవర్గం గురువారం జిల్లా వైద్యశాఖ అధికారి కే నరసింహ నాయక్ , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సిటీ అధ్యక్షుడు బొంతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలు సమస్యలపై చర్చించారు ఈ కార్యక్రమంలో జిజిహెచ్ హెల్త్ ఇన్స్పెక్టర్ ఐ. సువర్ణ రాజు,బొంతు భవాని ప్రసాద్, ఎస్.వి.రామిరెడ్డి, జిజిహెచ్ ఎంఆర్వో ఎ.జయ చంద్ర, డిఎంఅండ్ హెచ్ వో ఎస్ వో వి.విజయ లక్ష్మి,జిజిహెచ్ డిఎస్ వో వై.వి.స్వరూప్ కుమార్, కే గోవిందరాజు హెల్త్ అసిస్టెంట్ జి.రమణ పి షర్మిల కుమారి తదితరులు ఉన్నారు.

# దివ్యాంగ బాలల్లో ఆత్మ స్థైర్యం నింపాలి..

● అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.



**అవనిగడ్డ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** దివ్యాంగ బాలల్లో ఆత్మ స్థైర్యం నింపాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం అవనిగడ్డ ప్రభుత్వ హైస్కూలులో జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని భవిత కేంద్రాల్లో ఉన్న దివ్యాంగ బాల బాలికలకు వీల్ చైర్లు, బ్యాటరీ వీల్ చైర్లు, ట్రై సైకిళ్ళు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని భవిత కేంద్రాల్లో ఇంటలెక్చువల్ డిజిబిలిటీ, సెరిబ్రల్ పార్సీ, ఆటిజం లెర్నింగ్ డిజిబిలిటీ, హియరింగ్ డిజిబిలిటీ తదితర సమస్యలతో బాధపడే 553 మంది దివ్యాంగ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదైన దివ్యాంగ విద్యార్థులకు నెలకు రూ.మూడు వేలు చొప్పున నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగ విద్యార్థులకు రూ.16,59,000లు అలవెన్స్ అందిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 9,10 తరగతి చదివే విద్యార్థులకు ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్, 11, 12 చదివే దివ్యాంగులకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్ ఇస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 28 మంది దివ్యాంగ బాలలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో రూ.3,58,000 విలువ కలిగిన వీల్ చైర్లు, ట్రై సైకిళ్ళు, బ్యాటరీ ట్రై సైకిళ్ళు, ఆట వస్తువులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. సమగ్ర శిక్ష అడిషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఫణి దూర్జటి, మండలి వెంకట్రామ్, ఎంపీపీ తుంగల సుమతి, ఎంఈఓలు శివశంకర్, ఏ.పిచ్చియ్య, ఆరు మండలాల ఎంఈఓలు, సమగ్ర శిక్ష సిబ్బంది, భవిత కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ ఉప వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయం - టీడీపీ నాయకులు



**గన్నవరం,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమీ ప్రభుత్వాన్ని అభినందిస్తూ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గండేపూడి నితీష్ కుమార్ మాట్లాడుతూ ప్రధాని మంత్రి నరేంద్ర మోడి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్గీకరణ విషయంలో మాదిగలకు అందించిన మద్ధతును మాదిగలు ఎన్నటికీ మర్చిపోరని తెలిపారు.అదే విధంగా దశాబ్దాల కాలం మాదిగల తీరని కోరిక గా ఉన్న వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూన్న తీర్మానంకి సహకరించి కృష్ణ మాదిగ పోరాటాలను అసెంబ్లీ సాక్షిగా ప్రజలకు తెలియజేసి మాదిగల వెనుకబాటుకు గురయ్యారని వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ అని తెలియజేసి వర్గీకరణకు సహకరించిన ప్రధాని మోదీ , ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా ఉంగుటూరు గ్రామ కాటూరి వరప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం అమలుకు మాతో పాటు కలిసి సహాయం చేసిన అన్నివర్గాల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఎస్సీ వర్గీకరణ ఏ కులానికి వ్యతిరేకం కాదన్నారు.ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణాలు అర్పించిన అమరుల జాతి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తుంది అని తెలిపారు.ఎస్సీ ఉప వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయం త్వరలో విడుదల చేయనున్న డిఎస్సి నోటిఫికేషన్ తోనే విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సమానంగా అందేలాగా కూటమి ప్రభుత్వం చర్యలను తీసుకోవడం హర్షణీయంగా భావిస్తున్నామన్నారు. అదేవిధంగా బొమ్మలూరూ గ్రామ సర్పంచ్ కాటూరు విజయభాస్కర్ మాట్లాడుతూ ఎస్సీ ఉపకలాల్లో సమన్యాయం కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వర్గీకరణ చేసిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదని అన్నారు. కూటమి ప్రభుత్వం 2026 జనగణన తర్వాత వర్గీకరణను జిల్లాని వారుగా అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం తెలపడం హర్షినియంగా భావిస్తున్నాం. 30 సం. ఏం. ఆర్ . పి.ఎస్.ఏళ్ల పోరాటాన్ని గుర్తించి ప్రధాని నరేంద్ర మోడీ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ నారా లోకేష్ కి మా జాతి యావత్ మీకు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోకినాల సాంబశివరావు నిమ్మకూరు మహేష్ , తిరివిది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ నేత్రాలయం వారి ఉచిత నేత్ర వైద్య శిబిరం....




**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** జయప్రద ఫౌండేషన్ వారి ఉచిత నేత్ర వైద్యాల శిబిరం లో భాగంగా గురువారం పెనుగంచిప్రోలు మండలం లోని ముళ్లపాడు గ్రామములో శంకర్ నేత్రాలయం వారిచే ఉచిత నేత్ర శిబిరం మరియు జనరల్ మెడిసిన్ నిర్వహించబడింది. ఈ నేత్ర శిబిరం లో 275 మందికి ఉచితముగా కంటి పరీక్షలు చేసి 120 మందికి కళ్ళజోళ్ళు, 75 మందికి ఆపరేషన్స్ అవసరమనిసూచించారు .మరియు జిల్లా పరిషత్ స్కూల్ పిల్లలకు (బాలికలకు )65 మందికి బ్లడ్ టెస్ట్ లు.190 మందికి బ్లెడ్ మరియు షుగర్ టెస్టులు ఉచితముగా చేసి అవసరమైనవాళ్లకి ఉచితముగా మందులు ఇవ్వటం జరిగింది.ఈ ఉచిత వైద్య శిబిరానికి జయప్రద ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా నరసింహారావు , పెనుగంచిప్రోలు మండల తహసిల్దార్ శాంతి లక్ష్మి , డిసి -1 చైర్మన్ ఏలూరి గోపాలరావు , నీటి సంఘం అధ్యక్షులు గుత్తా హనుమంతరావు , పెనుగంచిప్రోలు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య , గ్రామ టీడీపీ నాయకులు చంద్రుపట్ల నరసింహారావు . ఉమ్మనేని పుల్లారావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించటం జరిగింది.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188